# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 16 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 15/ పేజీలు : 8 / వెల : రూ.5/-




నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం



## ఐదేళ్లలో చట్టాలు... ఉల్లంఘించిన వారిపై రెడ్‌బుక్ అమలవుతుంది

: మంత్రి లోకేశ్

- ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారు
- ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయి
- చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటాం
- తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తాం
- 2019-24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసు
- ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు
- చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారు

**అమరావతి:** ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన.. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి.. చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే.. అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని నారా లోకేశ్ దుయ్యబట్టారు.



## అలిపిరి నడకదారిలో మళ్లీ.. చిరుత హల్ చల్..

- తిరుమల నడక మార్గాల్లో చిరుతల భయం ఇప్పట్లో వీడేటట్లు లేదు
- చిరుతల సంచారం మెట్ల మార్గాల్లో మళ్ళీ భక్తులను వెంటాడుతోంది
- అలిపిరి నడక మార్గంలోని 7 వ మైలు వద్ద చిరుత సంచారమే...
- చిరుత సంచారంపై ఫారెస్ట్ సిబ్బంది కూడా అప్రమత్తం అయ్యింది
- కనిపించని ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలను పరిశీలన
- టిటిడి స్వీయ రక్షణ కోసం ఊత కర్రలను భక్తులకు ఇస్తోంది

ఇప్పటికే చిరుతల సంచారంతో భక్తులను గుంపులు గుంపులుగానే నడక మార్గంలో అనుమతిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది నడక మార్గంలో తిరుమల యాత్ర చేసే భక్తులకు పలు ఆంక్షలను అమలు చేస్తోంది. అలిపిరి నడక మార్గంలో 2023 జూలై, ఆగస్టు నెలల్లో కౌశిక్, లక్షిత ల పై చిరుతల దాడి జరిగినప్పటి నుంచి దాదాపు 20 నెలలుగా నడక మార్గంలో టిటిడి అప్రమత్తంగా ఉంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు 12 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలకు నడక మార్గాల్లో నో ఎంట్రీ పెట్టింది.

..2వ పేజీలో



## విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెప్పిన... కూటమి సర్కార్..!!

### వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సాంకేతిక విద్యాపరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మరో 20 కొత్త యూనివర్సిటీలు

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం చిన్న చిన్న కళాశాలలను
- యూనివర్సిటీలుగా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తోంది
- తెలంగాణలో మరో 2 అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్లు ఏర్పాట్లు
- అధ్యాపకులు తప్పనిసరిగా అడ్వాన్స్‌డ్ శిక్షణ కూడా పొందాల్సి ఉంటుంది

2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి కూటమి సర్కార్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు మరో 20 కొత్త యూనివర్సిటీలను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు కొత్త యూనివర్సిటీలు ఏర్పాటు చేయన్నట్లు జేఎన్‌టీయూ (కాకినాడ) ఉపకులపతి కేవిఎస్‌జీ మురళీకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే కూటమి సర్కార్ ఏర్పాట్లు ప్రారంభించినట్లు వెల్లడించారు..

**అమరావతి :** వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సాంకేతిక విద్యాపరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మరో 20 కొత్త యూనివర్సిటీలు ఏర్పాటు చేయన్నట్లు జేఎన్‌టీయూ (కాకినాడ) ఉపకులపతి కేవిఎస్‌జీ మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు వచ్చిన ఆయన మాట్లాడుతూ.. ఇతర దేశాల్లో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం చిన్న చిన్న కళాశాలలను యూనివర్సిటీలుగా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తోందని చెప్పారు. ఇప్పటికే 3 ఇంజినీరింగ్ కాలేజీలను యూనివర్సిటీలుగా మార్చినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో క్రీడల పరంగా 0.5 క్రెడిట్ అందించామని, ఇప్పుడు దాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**తెలంగాణలో మరో 2 అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్లు ఏర్పాట్లు..**ఇక అటు తెలంగాణ రాష్ట్రంలోనూ మరో రెండు అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్లు



రానున్నాయి. ఈ మేరకు అనుమతి కోరుతూ వైద్య విద్య సంచాలకుల కార్యాలయం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం అనుమతిస్తే ప్రతి వైద్య కాలేజీలో మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఉంటుంది. విద్యార్థులకు వైద్య విద్య పాఠాలు చెప్పేందుకు అధ్యాపకులు ఇందులో ప్రాథమిక స్థాయి శిక్షణ పొందుతారు. దీంతోపాటు అధ్యాపకులు తప్పనిసరిగా అడ్వాన్స్‌డ్ శిక్షణ కూడా పొందాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఇలాంటివి రెండు సెంటర్ల ఉన్నాయి. ఒకటి హైదరాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాల కాగా, మరొకటి వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల (కేఎంసీ). ఈ రెండింటిలో మాత్రమే అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎడ్యుకేషన్

..2వ పేజీలో

## ఏఐపై మోదీ చర్యలు.. మాటలకే పరిమితం..!!

### ప్రధాని నరేంద్ర మోదీ కృత్రిమమేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు

కొత్త సాంకేతికతను రూపొందించడానికి భారత్‌కు బలమైన పునాది అవసరం కానీ, కేవలం మాటలు సరిపోవని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు.

- కొత్త సాంకేతికతను రూపొందించడానికి భారత్‌కు బలమైన పునాది అవసరం
- డ్రోన్‌లు యుద్ధరంగంలో విప్లవాత్మక మార్పులు చేశాయి..
- బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్‌లు జత చేయడంతో యుద్ధభూమిలో కమ్యూనికేట్ అవుతున్నాయి
- ఇది కేవలం ఒక సాంకేతికత కాదు..బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు
- దురదృష్టవశాత్తూ ప్రధాని మోదీ ఈ విషయాన్ని గ్రహించడంలో విఫలమయ్యారు
- మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలుతున్నాయి
- యువతకు ఉద్యోగాలు..దేశాన్ని ముందుకు నడిపేందుకు ధృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరం
- ఇంజినీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో విఫలమవుతున్నాం
- ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలను కొట్టిపారేశారు
- టెక్నాలజీ వల్ల పని అదృశ్యం కాదని, అది తన రూపాన్ని మార్చుకుంటుంది : రాహుల్ గాంధీ



ప్రధాని నరేంద్ర మోదీ కృత్రిమమేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. డ్రోన్ టెక్నాలజీని వివరిస్తూ ఆయన ఎక్స్ వేదికగా ఓ వీడియోను విడుదల చేశారు. ఈసందర్భంగా కొత్త సాంకేతికతను రూపొందించడానికి మనకు బలమైన పునాది కావాలని ఆయన పేర్కొన్నారు. 'డ్రోన్‌లు యుద్ధరంగంలో విప్లవాత్మక మార్పులు చేశాయి. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్‌లు జత చేయడంతో యుద్ధభూమిలో కమ్యూనికేట్ అవుతున్నాయి. అయితే, ఇది కేవలం ఒక సాంకేతికత కాదు. బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు. దురదృష్టవశాత్తూ ప్రధాని మోదీ ఈ విషయాన్ని గ్రహించడంలో విఫలమయ్యారు. ఆయన ఏఐపై టెలిప్రాంప్టర్‌లో ప్రసంగాలు చేసుకుంటూ ఉంటే.. మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలుతున్నాయి. సాంకేతికతను రూపొందించడానికి మనకు ఒక బలమైన పునాది కావాలి. వట్టి మాటలు కాదు' అని రాహుల్ విమర్శించారు. ఇక, డ్రోన్ ఉత్పత్తిలో చైనా పురోగతిని ఉదాహరణగా చూపుతూ.. భారత్‌కు స్పష్టమైన వ్యూహం అవసరమని రాహుల్ నొక్కి చెప్పారు. మన దేశంలో అపారమైన ప్రతిభ కలిగిన ఇంజినీరింగ్ వ్యవస్థ

..2వ పేజీలో

## టెక్నాలజీ ఉపయోగించుకొని... నేరాలను నియంత్రించాలి

### సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయి

- చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరం
- న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరం
- న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామం
- సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి..దొంగలు చాలా తెలివి మీరిపోయారు
- ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది
- నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరం
- టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలి
- బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సాగుదాం : హోంమంత్రి అనిత

**అమరావతి:** సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామమన్నారు. "సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. దొంగలు చాలా తెలివి మీరిపోయారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరం. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలి. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగా



హన కల్పించాలి. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చు. బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం" అని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

సూర్య



# అలిపిరి నడకదారిలో మళ్లీ చిరుత హల్ చల్..

### తిరుమల నడక మార్గాల్లో చిరుతల భయం ఇప్పట్లో వీడేటట్లు లేదు

**చిరుతల సంచారం మెట్ల మార్గాల్లో మళ్ళీ భక్తులను వెంటాడుతోంది..అలిపిరి నడక మార్గంలోని 7 వ మైలు వద్ద చిరుత సంచారమే...**

**చిరుత సంచారంపై ఫారెస్ట్ సిబ్బంది కూడా అప్రమత్తం అయ్యింది...చిరుత కనిపించని ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలను పరిశీలించింది**

టిటిడి స్వీయ రక్షణ కోసం ఊత కర్రలను భక్తులకు ఇస్తోంది తిరుమల నడక మార్గాల్లో చిరుతల భయం ఇప్పట్లో వీడేటట్లు లేదు. చిరుతల సంచారం మెట్ల మార్గాల్లో మళ్ళీ భక్తులను వెంటాడుతోంది. గత 20 నెలలుగా అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో ఆంక్షలు మధ్య సాగుతున్న భక్తుల తిరుమల యాత్ర ఇప్పుడు మరోసారి ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు కారణం అలిపిరి నడక మార్గంలోని 7 వ మైలు వద్ద చిరుత సంచారమే. భక్తుల కంట పడ్డ చిరుత భక్తుల వెన్నులో వణుకు పుట్టించగా టిటిడి సెక్యూరిటీ, అటవీ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేసింది. తిరుమల నడక మార్గంలో మళ్లీ చిరుతల భయం ఆందోళన కలిగిస్తోంది. చిరుత సంచారంతో మళ్ళీ భక్తుల్లో కలవరం మొదలైంది. నిన్న రాత్రి అలిపిరి నడక దారిలో 7 వ మైలు వద్ద చిరుత కనిపించడం, చిరుత సంచారంపై భక్తులు ఆందోళన మొదలైంది. గుబురుగా ఉన్న చెట్ల మధ్య ఉన్న చిరుత నడక మార్గాన్ని దాటే ప్రయత్నం చేస్తుందని భక్తులు భయంతో వణికిపోయారు. కొందరు భక్తుల కదలిక లను గుర్తించిన చిరుత శబ్దానికి అడవి లోకి



వెళ్లిపోగా విషయాన్ని భక్తులు టీటీడీ సెక్యూరిటీ దృష్టి తీసుకెళ్లాడు. దీంతో ఘటన స్థలానికి చేరుకుని చిరుత జాడ తెలుసుకునే ప్రయత్నం చేసింది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది. చిరుత సంచారంపై ఫారెస్ట్ సిబ్బంది కూడా అప్రమత్తం అయ్యింది. చిరుత కనిపించని ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలను పరిశీలించింది. ఇప్పటికే చిరుతల సంచారంతో భక్తులను గుంపులు గుంపులుగానే నడక మార్గంలో అనుమతిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది నడక మార్గంలో తిరుమల యాత్ర చేసే భక్తులకు పలు ఆంక్షలను అమలు చేస్తోంది. అలిపిరి నడక మార్గంలో 2023 జూలై, ఆగస్టు నెలల్లో కౌశిక్, లక్షితలపై చిరుతల దాడి జరిగినప్పటి నుంచి దాదాపు 20 నెలలుగా నడక మార్గంలో టిటిడి అప్రమత్తంగా ఉంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు 12 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలకు నడక మార్గాల్లో నో ఎంట్రీ పెట్టింది. మరోవైపు నడక మార్గంలో భక్తులకు కర్రలు అందుబాటులోకి తెచ్చింది. టిటిడి స్వీయ రక్షణ కోసం ఊత కర్రలను భక్తులకు ఇస్తోంది.

## ఏఐపై మోదీ చర్యలు మాటలకే పరిమితం..!!

**(మొదటిపేజీ తరువాయి)** ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో విఫలమవుతున్నామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు దేశాన్ని ముందుకు నడిపేందుకు ధృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరమన్నారు. ఇదిలాఉండగా.. ఇటీవల ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లిన మోదీ.. ఏఐ యాక్షన్ సమ్మిట్‌కు అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి అధ్యక్షత వహించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలను కొట్టిపారేశారు. టెక్నాలజీ వల్ల పని అదృశ్యం కాదని, అది తన రూపాన్ని మార్చుకుంటుందని, కొత్తతరహా ఉద్యోగాలు పుట్టుకొస్తాయని చరిత్ర చెబుతోందన్నారు.


### విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెప్పిన

## కూటమి సర్కార్..!!

**(మొదటిపేజీ తరువాయి)** యూనిట్ ఉంది. రాష్ట్రంలో ఇటీవల కాలంలో వైద్య కళాశాలల సంఖ్య గణనీయంగా పెరగడంతో మరో 2 అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ మేరకు వీటిని నిజామాబాద్, మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించి, సర్కారుకు ప్రతిపాదనలు పంపారు. ఆమోదం లభించిన వెంటనే రెండు కేంద్రాలు నెలకొల్పనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం

**: సీఎం చంద్రబాబు**



**కందుకూరు:** ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నెల్లూరు జిల్లా కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. "పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.

### రోజులాగా, పూజలు చేసేందుకు ఆలయం తెరిచిన పూజారి..

## కనిపించింది చూసి షాక్!

**వెల్దుర్తి మండలం మదర్‌పురంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ జరిగింది. 44వ జాతీయ రహదారి అనుకుని ఉన్న మదర్ పురం గ్రామంలో వెలిసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యకృత్యంలో భాగంగా పూజారి పూజలు చేసేందుకు వచ్చారు. అయితే గుడి తలుపులు తెరిచి చూసేసరికి హుండీ కనిపించకుండాపోయింది.**

దొంగలు దేవుళ్లను కూడా వదిలిపెట్టడంలేదు. అందుకు నిదర్శనమే ఇటీవల ఆలయాల్లో




వరసగా జరుగుతున్న చోరీలు. తాజాగా కర్నూలు జిల్లాలోని ఓ ఆలయంలో దొంగలు హుండీ చోరీకి పాల్పడడం కలకలం రేపుతోంది. అయితే హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు.. అందులోని డబ్బులు తీసుకోలేక బైకును హుండీని వదిలేసి పారిపోయారు. ఇదంతా అక్కడే ఉన్న సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. దీంతో ఈ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నా పోలీసులు. వెల్దుర్తి మండలం మదర్‌పురంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ జరిగింది. 44వ జాతీయ రహదారి అనుకుని ఉన్న మదర్ పురం గ్రామంలో వెలిసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యకృత్యంలో భాగంగా పూజారి పూజలు చేసేందుకు వచ్చారు. అయితే గుడి తలుపులు తెరిచి చూసేసరికి హుండీ కనిపించకుండాపోయింది. బీరువా ఇతర అల్మారాలు తెరుచుకుని ఉండడం గమనించారు. దీంతో ఆలయంలో చోరీ జరిగినట్లు గుర్తించి, గ్రామ ప్రజలకు, ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం ఇచ్చారు ఆలయ కమిటీ నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆలయం దగ్గరకు వచ్చి సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. దొంగలు హుండీని ఎత్తుకుని వెళ్లిపోవటం గమనించి, దొంగల కోసం గాలింపు చేట్టారు. ఈ క్రమంలోనే గ్రామ సమీపంలో ఉన్న కోళ్ల ఫారం దగ్గర హుండీని కనిపించింది. దీని స్వాధీనం చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అర్ధరాత్రి కోళ్ల ఫారం వద్దకు వచ్చిన దొంగలు, హుండీ పగలగొట్టడానికి ప్రయత్నిచారు. శబ్దాలు రావడంతో కోళ్ల ఫారంలో పనిచేసే వ్యక్తులు కేకలు వేయడంతో అక్కడే హుండీని వదిలేసి, దొంగలు తెచ్చుకున్న బైకును కూడా వదిలేసి పారిపోయారు. గతంలో కూడా ఈ గుడిలో దొంగతనం జరిగినట్టుగా గ్రామ ప్రజలు పోలీసులకు తెలిపారు. హుండీతోపాటు ఇంకా ఏమన్నా పోయాయని, గుడిలోని వస్తువులు, హుండీ డబ్బులు ఏమి పోకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. దొంగల బైక్, సీసీ ఫుటేజీ ఆధారంగా త్వరలో దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. రహదారికి సమీపంలో ఈ గ్రామము ఉండడంతో తరచుగా గుడిలో దొంగతనాలు జరుగుతున్నాయని, ఈ ఆలయానికి ప్రత్యేక భద్రత కల్పించాలని పోలీసులను కోరుతున్నారు గ్రామ ప్రజలు.

# 42 లక్షల మంది విద్యార్థులకు బోర్డు పరీక్షలు షురూ..

### భారత్ సహా 27 దేశాల్లో పరీక్ష కేంద్రాలు

**2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి సీబీఎస్సీ పదో తరగతి, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న నుంచి ప్రారంభమయ్యాయి. దేశ వ్యాప్తంగా మొత్తం 42 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. భారత్ సహా 27 దేశాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి..**

**హైదరాబాద్ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (%జదీూజు%) దేశవ్యాప్తంగా 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 42 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. భారత్ సహా 27 దేశాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. తొలిరోజు పదో తరగతి ఇంగ్లిష్ సబ్జెక్టు, 12వ తరగతికి ఆంత్రప్రెన్యూర్‌షిప్ సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి. నేటి నుంచి ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ నుంచి పదో తరగతి విద్యార్థులు సుమారు 50 వేల మంది, 12వ తరగతి విద్యార్థులు దాదాపు 10 వేల మంది పరీక్షలకుపైగా విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 80 శాతం మంది విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పదో తరగతి



విద్యార్థులు దాదాపు 40 వేలు, 12వ తరగతి విద్యార్థులు 12 వేల మంది వరకు ఉన్నారు. కాగా ఇప్పటికే సీబీఎస్సీప్రాక్టికల్ పరీక్షలు జనవరిలో ముగియగా.. 10వ తరగతి, 12వ తరగతికి సంబంధించిన థియరీ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమయ్యాయి. ప్రాక్టికల్/ప్రాజెక్ట్/ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు సంబంధించి మార్కులను అప్‌లోడ్ చేసేటప్పుడు పాఠశాలలు కొన్నిసార్లు తప్పులు చేస్తున్నాయని, ఈ సారి ఈ విధమైన తప్పులు చోటు చేసుకోకుండా.. ఆయా పాఠశాలలకు ప్రాక్టికల్, ప్రాజెక్ట్, అంతర్గత మూల్యాంకనం, థియరీ పరీక్షలను సజావుగా నిర్వహించడంలో సహాయపడటానికి సబ్జెక్టుల జాబితా సమాచారం వివరాలను కూడా బోర్డు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. సీమ్యాట్ 2025 తుది ఫలితాలు విడుదల.. స్కోర్ కార్డ్ డౌన్‌లోడ్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్టు (సీమ్యాట్) 2025 తుది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) విడుదల చేసింది. మొత్తం 74,012 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 63,145 అంటే 85.32 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. జనవరి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదలైంది. జనవరి 2 వరకు అభ్యంతరాలు స్వీకరించింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నెంబరు, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా జనవరి 25న 107 నగరాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే.

## అనుకోకుండా జరిగితే ప్రమాదం..

### ఇది కోరి తెచ్చుకుంటున్న పైత్యం..

**ఈ మధ్యకాలంలో తరచూ మైనర్ యువతీ యువకులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు ఎక్కువగా చూస్తున్నాం. రోడ్డుపై బండిని ఇష్టారీతిన నడుపుతూ విన్యాసాలు చేయడం, భయం అనేదే లేకుండా రాత్రుళ్లు రహదారుల్లో చక్కర్లు కొట్టడమే కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయనే మాట వాస్తవం. పైగా వాళ్లు ప్రమాదాలను కొనితెచ్చుకోవడమే కాక, వాళ్ల సరదాతో రోడ్డున పోయే ఇతరులకు కూడా ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఈ ధోరణి హైదరాబాద్ నగరంలోనే అధికంగా కనిపిస్తుంది.**

నగరంలోని పాతబస్తీ ప్రాంతంలో ఇటీవల మైనర్స్ ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడిన సంఘటనలు జరిగాయి. ఒక నిర్ణీత వయసు అనేది పూర్తవకముందే చేతిలో బండి, పక్కన ఫ్రెండ్స్‌తో బలాదూర్‌గా తిరగడం, ఆపై ప్రమాదాలు కొని తెచ్చుకోవడం, కొన్ని సంఘటనల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం అత్యంత విషాదకరం. అంతా తమకే తెలుసునన్నట్లు తల్లిదండ్రులు ఎంత మొత్తుకుంటున్నా పెడచెవిన పెట్టడం, వాళ్ల కళ్లు



గప్పి ఇలాంటి చర్యలకు పూనుకోవడం సాధారణంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. మంచి మాట చెప్తే విన్నట్టే విని, ఏమీ చేయడం లేదన్నట్లు నటిస్తూనే రోడ్లపై వాహనాలతో పాటు గుర్రపు సవారీలతో నానాహంగామా చేస్తున్నారు. దీనిపై ముస్లిం మత పెద్దలు సామూహికంగా పిల్లల తల్లిదండ్రులకి విజ్ఞప్తి చేస్తున్నారు. మైనర్ పిల్లలకు అసలు వాహనం ఇవ్వరాదని, వాళ్ల మీద ఒక కన్ను వేసి ఉంచాలని, వినకపోతే గట్టిగా చెప్పాయినా సరే కట్టడి చేయాలని కోరుతున్నారు. ఏవైనా పండుగల నేపథ్యంలో పాతబస్తీలోని ఫ్లై ఓవర్స్ మూసివేస్తున్న పరిస్థితి ఉంటుంది. ఓవైసీ ఆదేశాల మేరకు అధికారులు ప్రధాన రహదారులను మూసివేస్తుండడంతో చిన్న చిన్న బస్తీల్లో రోడ్లపై మైనర్ యువకులు హంగామా చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటూ ఉండడంతో స్థానిక ఎంఐఎం నేతలు ఆ మైనర్లను పట్టుకుని మందలిస్తున్నారు. అంతేకాకుండా వాళ్ల తల్లిదండ్రులకి ఫోన్ చేసి ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. అయినా మైనర్ యువతలో మార్పు కానరావడం లేదని చెబుతున్నారు. అందుకే తల్లిదండ్రులే దీనికి పూర్తి బాధ్యత వహించాలని అధికారులు చెబుతున్న మాట. ప్రాణం ఎంతో విలువైనది, ఇలాంటి చిన్న చిన్న సరదాల కోసం జాగ్రత్త అనేదే లేకుండా ప్రవర్తించడం పిల్లలు ఇలా వ్యవహరించడం ఎంతమాత్రమూ సరికాదని అంటున్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం కూడా ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. మైనర్ల అత్యుత్సాహం వల్ల ఈ మధ్యకాలంలో తరచూ పాతబస్తీలో చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.


### ఆ ప్రాంతంలో డ్రోన్

## ఎగరేసిన పోలీసులు..

**గుట్టు బయటపడిందిగా...**

**రాష్ట్రంలో గంజాయి నియంత్రణ కోసం ఈగల్ ప్రత్యేక విభాగం సమర్థవతంగా పనిచేస్తోంది. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అయితే.. నిఘా ముమ్మరం కావడంతో స్మగ్లర్లు కొత్త కొత్త దారులు ఎంచుకుంటున్నారు. కానీ.. అలాంటి వాటికి కూడా డ్రోన్ కెమెరాలతో చెక్ పెడుతున్నాయి.**

గంజాయి విక్రయాలు.. వాడకాలపై ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉన్నా .. మీ మాట మీదే.. మా దారి మాదే అంటున్నారు స్మగ్లర్లు.. నిత్యం నిఘా ఉన్నా కొత్తదారుల్లో




రవాణా.. అమ్మకాలు.. వాడకం.. జరుగుతూనే ఉన్నాయి.. అలా గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న దందాను టెక్నాలజీ సాయంతో నెల్లూరు పోలీసులు చెక్ పెట్టారు. నేరుగా వెళితే పోలీసులపై దాడులకు తెగబడేంతగా తిగించిన ముఠాలు రాష్ట్రంలో చాలా చోట్ల దండాలు చేస్తున్నాయి. తాజాగా బయట పడ్డ గంజాయి డెన్ లాంటివి నెల్లూరులో ఇంకా ఉన్నట్లు అనుమానిస్తున్నారు పోలీసులు. నెల్లూరు గంజాయి రవాణాకు స్టాక్ పాయింట్‌గా మారిందన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఒరిస్సాతోపాటు ఏపీలోని విశాఖ ప్రాంతాల నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నిత్యం గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తరచూ హైవేపై పోలీసుల తనిఖీల్లో విలువల కొద్దీ పట్టుబడుతున్న గంజాయి నిల్వలే అందుకు నిదర్శనం. గంజాయి రవాణా స్టార్టింగ్ పాయింట్ నుంచి డెలివరీ పాయింట్ వరకు నేరుగా ఒకేసారి సరఫరా చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే నిత్యం వాటిపై నిఘా ఉండడం. విశాఖ నుంచి నేరుగా ఒక్కసారిగా తమిళనాడు లేదా కర్ణాటక లకు తరలించడం సాధ్యం కాకపోవడంతో నెల్లూరును స్టాక్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకుని ఇక్కడి నుంచి అనువైన రోజున ఇతర రాష్ట్రాలకు తరలిస్తోంది గంజాయి మాఫియా. ఈ క్రమంలోనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. ఇటీవల నెల్లూరు నగరంలో గంజాయి వాడకం ఎక్కువ కావడంతో నిత్యం ఏదో ఒకచోట అల్లర్లు, ఘర్షణలు, హత్యలకు కూడా దారి తీసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇందులో భయానకరమైన విషయం ఏంటంటే ఇటీవల కాలంలో విద్యార్థులు కూడా గంజాయి బానిసలుగా మారుతున్నారు. నెల్లూరు పోలీసులు నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో గంజాయి సేకరిస్తున్నది అధిక సంఖ్యలో విద్యార్థులుగా గుర్తించి పోలీసులే షాక్ అయ్యారు. నిత్యం నిఘా ఉంచిన గంజాయి విక్రయాలు ఎక్కడ జరుగుతున్నాయి. ఎక్కడినుంచి కొనుగోలు చేస్తున్నారు. గంజాయి సేవించడం అనేది ఎక్కడ జరుగుతుంది అన్న విషయంలో పోలీసులు చాలా రోజులుగా సమాచారం రాబట్ట లేకపోయారు. తాజాగా నెల్లూరు నగరంలోని మూతపడ్డ ట్రస్ట్ హాస్పిటల్ ఆవరణలో స్మైలింగ్ సహా గంజాయి సేవించే వారు అధికంగా వస్తూ పోతున్నట్లు గుర్తించారు. నేరుగా అక్కడకు పోలీసులు వెళ్లాలంటే దాడులకు తెగబడే అవకాశం ఉంది. అలాగని ఫార్మర్లను పంపిన కూడా ప్రమాదం. కాబట్టి అక్కడ గంజాయి జాడ నిర్ధారించుకునేందుకు నెల్లూరు పోలీ సులు టెక్నాలజీని ఉపయోగించారు. డ్రోన్ల సాయంతో ఆ పరిసరాలన్నీ వీడియో రికార్డ్ చేసి అక్కడ అనుమానిత వ్యక్తులు వస్తూపోతుండడం అలాగే గంజాయి సేవిస్తున్న విషయాన్ని నిర్ధారించుకున్నాక పోలీసులు ఒక్కసారిగా రైడ్ నిర్వహించారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఒకడు.. సజ్జా సాయి. ఆటోడ్రైవర్‌గా ఉన్న సాయి నెల్లూరులో గంజాయి పెడలర్ గా వ్యవహరిస్తున్నాడు. అజీజ్ అనే మరో వ్యక్తి ఒరిస్సా నుంచి భారీగా గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ఇక తోసిఫ్ అనే వ్యక్తి ఈ ఇద్దరి నుంచి తీసుకుని గంజాయి అమ్ముకుంటున్న వ్యక్తిగా గుర్తించారు. పోలీ సులు జరిపిన దాడుల్లో ముగ్గురి నుంచి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతే కాదు నిత్యం గంజాయి సేవిస్తున్న వారిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్టు గుర్తించారు. వారందరికీ తల్లిదండ్రుల సమావేశంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన వారిపై ఎవరెవరు అక్కడికి వచ్చి గంజాయి కొనుగోలు చేస్తున్నారో వారందరిపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు నెల్లూరు పోలీసులు.

# యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థలో సెమిస్టర్ పరీక్షలు నిర్వహణ

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి : జయన్న

**గుంతకల్లు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** పట్టణంలోయువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మరియు నిరుద్యోగులు కు సంస్థ లో ప్రాక్టికల్స్ మరియు థియరీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను గుత్తి బ్రాంచి డైరెక్టర్ డి.అరుణ్ కుమార్ పర్యవేక్షణలో జరిగాయి. మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందించుకో వడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని అప్పుడే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా మా సంస్థలో శిక్షణ పొందిన నిరుద్యోగులు చాలా మంది వివిధ రంగాలలో



స్థిరపడి మరియు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయించడం జరుగుతున్నదని చెప్పారు. అదేవిధంగా సంస్థ డైరెక్టర్ టి.జయన్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మంది పేద విద్యార్థులకు తన వంతు సాయంగా సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. వేసవికాలంలో కూడా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు కు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ పిల్లలు కు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్ది సమాజం లో ఉన్నతమైన ఆదర్శవంతంగా ఉండేటట్లు బాటలు వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదపూడి మండలంలో వివిధ దైవ కార్యాల్లో పాల్గొన్న

# ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**పెదపూడి ఫిబ్రవరి 15సూర్య న్యూస్:** పెదపూడి మండలం పెదపూడి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి భారీ విగ్రహ ఆవిష్కరణ లోను మరియు





అచ్చుతాపురత్రయం గ్రామంలో వెంకటేశ్వర స్వామి సంబరం కార్యక్రమంలోనూ స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు పి నాగేంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ మతం ఆధ్యాత్మికంగా రక్షణ నిస్తుందని హిందూ సాంప్రదాయాలు వెనక సైన్స్ తో కూడుకున్న మంచి ఉంటుందని వారు అన్నారు అంతేగాకుండా ఇతర మతాలను గౌరవిస్తూ మన మతాన్ని ఆచరించడంలో ఎంతో ఆనందం ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రత పై కలెక్టర్ ఆగ్రహం..

### అధికారులకు మందలింపు

**మహానంది ఫిబ్రవరి 15సూర్య న్యూస్ :** పరిసరాల అపరిశుభ్రతపై నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మహానంది మండలం





గాజులపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారిలో చెత్తను శుభ్రం చేశారు. అనంతరం నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారిలో దుకాణాదారులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతో కలెక్టర్ రాజకుమారి గనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణాదారులు చెత్తను ఇష్టారీతిన పడేస్తే షాపులు సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెత్తను ప్రజలు ఇష్టానుసారంగా వేయడంతో అధికారులను మందలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అధికారులు దీనిపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే గ్రామ పరిధిలోని పద్మ శివ దాబా వద్ద టీ తాగే ప్రాంతం, పరిసర ప్రాంతాల అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి, లక్ష రూపాయలు జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఈఓఆర్డి నాగేంద్రుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, సర్పంచ్ చంటి, వీఆర్వో జేజి బాబు, పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్, టిడిపి నేతలు, శశికళ కొండారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, రవి స్వామి, నాగేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ ను చాటిన

# శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు

### జె.సి.బోస్ మెడికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఒలింపియాడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు

**నంద్యాల ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** పట్టణంలోని కాంతి నగర్ శాంతినికేత స్కూల్ లో 7వ తరగతి విద్యార్థి సంతోష్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించగా, 6వ తరగతి




విద్యార్థి కార్తిక్ 3వ ర్యాంక్ సాధించారు,ఈ విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను గమనించి, పాఠశాల చైర్మన్ సుధాకర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు,వారు మాట్లాడుతూ విజయానికి గుర్తుగా మెమెంటోలు మరియు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ కృషి, పట్టుదల, మరియు సైన్స్ %డ% మెడికల్ రంగంపై ఆసక్తితో ఈ గొప్ప విజయాన్ని సాధించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, మరియు విద్యార్థుల అంకితభావం కలిసి ఈ విజయానికి దారితీశాయి. భవిష్యత్తులో మరిన్ని విజయం సాధించాలని మా ఆశీర్వాదాలు" అని అన్నారు. ఈ గౌరవప్రదమైన విజయంతో శాంతినికేతన్ స్కూల్ ప్రతిష్ట మరింత పెరిగింది. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సంతోష్, కార్తిక్ లకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వీరు భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లి మెడికల్ రంగంలో గొప్ప స్థాయికి చేరాలని కోరుకుంటున్నాం.

# తెదేపా పార్టీకి కష్టపడిన వాళ్లకే పదవులు ఇవ్వాలి

### రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసులు కోరిన ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్

**ఆలూరు రూరల్ ఫిబ్రవరి 15సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికే పదవులు ఇవ్వాలని కోరుతూ ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్



శనివారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు వాళ్ళ శ్రీనివాస్ యాదవ్ను కోరారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి నియోజక వర్గం లోని పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఇందులో భాగంగానే ముఖ్యంగా టిడిపి పార్టీకి కష్టపడిన వాళ్లకే పదవులు కట్టబెట్టాలని ఆయన కోరారు. ఆలూరు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను పల్ల శ్రీనివాస్ యాదవ్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రవి యాదవ్ కార్యకర్తలు మరియు బి వి జి టిం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు బాలయ్య కు ఆహ్వాన పత్రిక

# అందచేసిన ఆలయ చైర్మన్



**హిందూపురం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ప్రభుత్వ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీకి మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను అందజేసిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సి. రమా నందన్ ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి ఆలయ సిబ్బంది. ఈ ఏడాది లేపాక్షి పురవీధుల గుండా ఊరేగే శివపార్వతుల బ్రహ్మరథోత్సవం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లొఆలయ కమిటీ సభ్యులు లేపాక్షి మాజీ ఏం పి పి ఆనందకుమార్, తదితరులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం

# మనందరి బాధ్యత

**హొళగుంద ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజల అందరి బాధ్యత అని మండలంలోని హెబ్బటం గ్రామ ఉపసర్పంచ్ సవారప్ప





అన్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రామం లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలను తీర్చిదిద్దేందుకై స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తుంది. అంతేకాకుండా ప్రజలకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అవగాహన కల్పిస్తూ గ్రామ ఎస్ డబ్ల్యు పిసి కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ అనే కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేసి ప్రజలకు శుభ్రత పై అవగాహన కల్పిస్తోంది. స్వచ్ఛ నగరం స్వచ్ఛ గ్రామం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛభారత్ దిశగా అడుగులు వేస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు స్వచ్ఛతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి మల్లికార్జున నరసప్ప షేక్షావలి సతీష్ కుమార్ రెడ్డి బిజెపి నాయకులు కలప శ్రీకాంత్ ఆచారి సచివాలయ ఉద్యోగులు గ్రామ ప్రజలు గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం డబుల్ ఇంజన్

# సర్కార్ పనిచేస్తుంది : ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొంకుదరు గ్రామంలో బిజెపి సమస్థ గత ఎన్నికల ప్రక్రియ అనంతరం అభ్యర్థులను





అధికారకంగా ప్రక టించే కార్యక్రమం ఏర్పాటు చే యడం జరిగింది ఈ కార్యక్ర మానికి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ అనపర్తి నియోజ కవర్గం సమస్థగత ఎన్నికల్లో భాగంగా ముందుగా అభ్యర్థుల నమోదు గ్రామ మండల జిల్లా స్థాయి ఎన్నికలు విశిష్టంగా నిర్వహించి నూతన జిల్లా అధ్యక్షుని పి.నాగేంద్ర సమక్షంలో బిక్కవోలు బిజెపి అధ్యక్షునిగా గుడిమెట్ల దుర్గారెడ్డి పెదపూడి బిజెపి అధ్యక్షునిగా ముమ్మిడి శివ అభ్యర్థులుగా ప్రకటించడం జరిగిందాని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ లా పని చేస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా శ్రమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పునర్జీవం అందిస్తున్నారు గత 78 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ కు ఏ ప్రభుత్వం ఇవ్వని అభివృద్ధి కూటమి ప్రభుత్వం చేస్తూ ఉంటే దిక్కు తోచక ఏమీ చేయలేని పరిస్థితిలో రకరకాల విమర్శలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని గత ఐదు సంవత్సరాల పాలనలో ఏ విధంగా విధ్వంసం జరిగింది ఈ ఏడు నెలల కాలంలో ఏ విధంగా అభివృద్ధి చెందింది అనేది ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి అది గ్రహించాలని ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన బిక్కవోలు పెదపూడి మండలాల బిజెపి అధ్యక్షులకు మరియు కార్యవర్గాలకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎన్ డి ఏ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లి మండల కేంద్రంలో...

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**రైల్వే కోడూరు ఏప్రిల్ 15 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండల కేంద్రంలో పంచాయతీ సెక్రెటరీ భారతి ఆధ్వర్యంలో గ్రామ వీధులలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో




భాగం నివాసాల మధ్య నుండి చెత్తను తొలగించి బ్లీచింగ్ చెల్లించడం ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ భారతి గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలోని వాసులంతా చెత్తను చెత్త నుండి సంపద కేంద్రాలకి తరలించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్విరామంగా కృషి చేస్తున్నాయని ప్రజలంతా తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి కుండీలను ఏర్పాటు చేసుకొని చెత్తను నుండి సంపద కేంద్రాలకు తరలించే రిక్షాలు చెత్తను వేయాలని పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులు బారిన పడకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుకోవచ్చునన్నారు. ట్రాక్టర్ల సహాయంతో చెత్తను తొలగించడం జరిగిందని జనావాసాల మధ్య చెత్తను వేసే వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రత ఎక్కడ ఉంటే అక్కడే ఆరోగ్యం

### పరిశుభ్రత పై అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర ప్రశంశనీయం.. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా రాజుపాలెంలో భారీ మానవహారం

### పరిసరాల పరిశుభ్రతపై మహిళలు చొరవ చూపాలి..స్థానిక మహిళలతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి







**కొడవలూరు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** మన ఇంటిని పరిశుభ్రంగా వుంచుకున్నట్టే పరిసరాల పరిశుభ్రతపై కూడా శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా కొడవలూరు మండలం రాజుపాళెంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం భారీ మానవ హారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. దైనందిన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. పరిశుభ్రత అనేది ఒక రోజుతో అయిపోయే కార్యక్రమం కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర సాకారమవుతోందన్నారు. పరిసరాల పరిశుభ్రత యొక్క ఆవశ్యకత తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర కీలకమన్నారు. మన ఇంటిని, మన ఊరిని, మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి నెలలో మూడో శనివారంనాడు ప్రత్యేకంగా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా, ప్రజలందరి భాగస్వామ్యం ఉండేలా మీడియా కూడా చొరవ చూపాలన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటుంది. ఆరోగ్యం ఉన్న చోట సంతోషం, సంపద రెండూ ఉంటాయన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని, ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతపై మహిళలు చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక సమస్యలపై ప్రజలనించి వినతి పత్రాలు స్వీకరించిన పెన్షన్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించి స్థానిక సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ అధ్యక్షుడు మందపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరకట మల్లికార్జున్, బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, ఎస్ సి తువ్వూరు ప్రవీణ్ కుమార్, మందపాటి రమణారెడ్డి, సిద్దార్థ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 16 ఫిబ్రవరి, 2025

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కు

# ఎమ్మెల్యే తాతయ్య నివాళులు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి15 సూర్యన్యూస్** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో సంత్ సేవా లాల్ మహారాజ్ చిత్రపటానికి బంజారా గిరిజన సేవా సంఘ నాయకులుమరియు స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా దేశంలో ఉన్నటువంటి గిరిజనులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని అన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని వెల్లడించారు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి, సంస్కృతి, సాంప్రదాయాలకు నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లాహెూరీ కుసుమలత,గుగులోతు హుస్సేన్, ఇస్లావత్ శ్రీనివాసరావు,డీపీ తండా గుగులోతు హుస్సేన్, పాతలోతు నాగేశ్వరరావు, భూక్య వెంకటేశ్వర్లు, బాణావతు బాలకృష్ణ,ఆర్ పీ నాయక్, జామ ఆనందరావు, షేక్ సుభాని,సూరా సతీష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో..

# స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**గోరంట్ల ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రం లోని స్థానిక శ్రీకృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్పీవీఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన యన్ యస్ యస్ పిఒ లు ఆజాద్, రఘునాథరెడ్డి, బాలమోహన్ ల పర్యవేక్షణ లో శనివారం



నిర్వహించారు, ఈ కార్యక్రమం లో వక్తలు ప్రసంగిస్తు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, మొక్కలను నాటడం, చెట్లను రక్షించడం వలన పర్యావరణం సమతుల్యం చెందడం దానివల్ల ప్రజల ఆరోగ్యం మెరుగు పరుచుకోవడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ విద్యార్థులతో కళాశాల అధ్యాపాకులతో చేయించారు,అలాగే పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లక్ష్మి, సుహాసిని, అర్షియా, రిజ్వానా తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్కేపి డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**గుంతకల్లు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర 2025




కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ .లక్ష్మయ్య హాజరై విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ దైనందిన జీవితంలో పరిశుభ్రతను పాటిస్తూ అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ కళాశాల ను కూడా పరిశుభ్రముగా ఉంచాలని



తెలియడం జరిగింది. కళాశాల స్వచ్ఛ్ ఆంధ్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్ఏ అల్తాఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను తడి ,పొడి, ప్లాస్టిక్ మరియు ఎలక్ట్రానిక్ అను నాలుగు భాగాలుగా విభజించి నిర్వహించి ఆయా స్థానిక ప్రభుత్వ సంస్థలకు అందజేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం ఓబులేష్, ఐక్యువేసి కోఆర్డినేటర్ జమీల బీబీ, అకాడమీ కోఆర్డినేటర్ శివ శంకర్ శర్మ, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# స్వచ్ఛతతోనే పరిశుభ్రత సాధ్యం

### గండి దేవస్థానంలో స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర

**వేంపల్లె ఫిబ్రవరి15సూర్య న్యూస్:** స్వచ్ఛతాతోనే పరిశుభ్రత సాధ్యమని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ అన్నారు. శనివారం దేవస్థానంలో ఛైర్మన్ తో పాటు ఇఓ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోని చెత్తా చెదారాన్ని తొలగించి, పరిశుభ్రత చేశారు. అలాగే ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, మాజీ బోర్డు సభ్యులు బ్రహ్మానందరెడ్డి, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# నర్సాతండలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### గోర్ బంజారుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్

**మహబూబాబాద్ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, నర్సాతండాలో సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ కు నైవేద్యంతో కూడిన భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తండా ప్రజలకు ఫలారం పంచి, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చరిత్రను పెద్దలు తెలియజేశారు. బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహెూన్నతమైన వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. యావత్ భారతదేశం అంతా సంచరిస్తూ ఉప్పు అమ్ముకుంటూ, ఆవులను మేపుకుంటూ దేశమంతా చిన్న భిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ మహారాజ్ ఏకం చేశారు. స్థిర నివాసం ఆవశ్యకతను తెలిపి బంజారా జాతి మూఢనమ్మకాలనుంచి హింస, మద్యపానం, మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని, బంజారాల గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ హితోపదేశం చేశారు. సమాజ శ్రేయస్సు కోసం చూపిన మార్గం ఆదర్శనీయం. సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ లంబాడీలు దేవుడిగా కొలుస్తారు. గిరిజనులకు దశ-దిశలో చూపి హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియజేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని, చరిత్రకారులు చెప్తున్నారు. బంజారా జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఇతర కులాల వారి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీ నాయక్ తండాలో సేవాలాల్



మహారాజ్ జన్మించారు. జగదాంబ మాతనే తనకు మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారంగా బంజారా సేవలో నిమగ్నమయ్యారు. సేవాలాల్ ప్రజల మూఢ విశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి. సేవాలాల్ మహారాజ్ ఆవులను కాస్తూ అడవిలో దొరికే బంక మట్టితో రొట్టెలు చేసి తినేవారు. ఈ విచిత్రమైన ప్రవర్తన తల్లిదండ్రులకు తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని, మత్తు, ధూమపానం, శాపమని, ఎప్పుడు సత్యమే పలకాలని తన తెల్లటి గుర్రం తులారంపై తిరుగుతూ ప్రబోధించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని, దాహంతో ఉన్నవారికి మంచినీళ్లు తాగించాలని, దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గం చూపాలని సహాయం కోరిన వారికి అండగా ఉండాలని, ఏడుస్తూ కూర్చుంటే ఉన్నతులు కాలేరని ఎన్నో జీవిత సత్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు భూక్యా లక్ష్మ నాయక్, మాజీ సర్పంచ్ గుగులోత్ రాజు నాయక్, భూక్య కృష్ణ నాయక్, భుక్య భీమా, గూగులోత్ రత్తు,భూక్యా సక్రు, బానోత్ వెంకట్ రామ్, గుగులోత్ సేవాలాల్, భూక్యా రాంజీ, గూగులోత్ సైదుల్ , గుగులొత్ జవహార్ లాల్, గుగులోత్ హరి, కొర్ర మంగిలాల్, బానోత్ సర్దార్, ప్రసాద్, మాలోత్ బావ సింగ్, శంకర్, పంతు తండా యూత్ మాంగునాథ్, సాయికుమార్, మధు, మంగీలాల్, గాంధీ, పవన్, గణేష్, అందరూ పాల్గొని ఎంతో ఘనంగా జయంతి జరుపుకున్నారు.

## 38 వార్డులో ప్రారంభమైన...

# అభివృద్ధి పనులు

### వార్డు అభివృద్ధి నా లక్ష్యం 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు

**నంద్యాల ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** పట్టణంలోని వై.యస్.ఆర్ నగర్ 38వ వార్డు నందు వేగవంతంగా ప్రారంభం అయిన రోడ్డు పనులు.రోడ్డు పనులను దగ్గర ఉండి పరిశీలించిన వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఆదేశాలతో 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు అభివృద్ధి పనులు,మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ఇటీవల రోడ్డు పనిని భూమి పూజ చేశారు. భూమి పూజ చేసిన 15 రోజుల్లోనే వేగంగా రోడ్డు పనిని ప్రారంభించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారం వచ్చిన కొద్దీ రోజుల లోపే 38 వార్డు నందు దాదాపు 2కోట్ల రూపాయలతో రోడ్లు మరియు డ్రైనేజి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారని అలాగే వార్డు లో రోడ్డు పనులని దగ్గర ఉండి పరిశీలించడం జరిగిందని అంతేకాక ఇసుక,కంకర,సిమెంట్ వంటివి నాసిరకంగా కాకుండా తగిన మోతాదులో వాడాలని కాంట్రాక్టర్ కి సూచించారు. న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అద్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని వార్డు ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మండ్ల గుర్రప్ప,సచివాలయ సిబ్బంది,జాఫర్,రమణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పెనగలూరు మండలం లో స్వచ్ఛ ఆంధ్ర దివాస్

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** పెనగలూరు మండలం అనంత పల్లి గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసే విధానం చెత్తను తరలించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి దామోదర్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుభ్రతకి ప్రాధాన్యత నిచ్చి ప్రజా ఆరోగ్యాల భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెలు పరిశుభ్రంగా ఉంచేందుకు త్రాగునీరు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించేందుకు శ్రద్ధ వహిస్తున్నారని ప్రజానీకమంతా ప్రభుత్వ అధికారులకు సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నరసింహులు రామచంద్ర పాల్గొన్నారు.



## 10 రోజుల పాటు భవాని హాస్పిటల్లో

# ఉచిత డయాబెటీస్ మెగా వైద్య శిబిరం

### పేదవారికి అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు

### ఉచిత మెగా వైద్య శిబిరం బ్రోచరు ఆవిష్కరించిన భవాని ఆసుపత్రి వైద్య బృందం

**విజయవాడ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** పేదవారికి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు తాము ప్రణాళిక సిద్ధం చేశామని భవానిపురం లోని నాగార్జున వీధిలో ఉన్న శ్రీ భవాని హాస్పిటల్ వైద్య బృందం శనివారం ఉదయం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 15 నుండి 25 తేదీ వరకు 10 రోజులు పాటుగా ప్రతి ఒక్కరికీ రూ 2 వేల విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. ఈ శిబిరానికి సంభందించిన బ్రోచరు ను వైద్య బృందం ఆవిష్కరించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 12 గంటలు వరకూ ఈ వైద్య సేవలు అందించేందుకు తామంతా సిద్ధంగా ఉంటామని వారు ప్రకటించారు. విజయవాడ నగరంలో 24/7 అత్యవసర వైద్య సేవలు అందించే “”క్యాత్ ల్యాబ్, డయాలసిస్”” సౌకర్యం కలిగిన ఏకైక ఆసుపత్రి తమదని వారు వివరించారు. ఈ పదిరోజుల పాటుగా తాము అందించే ఈ ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వైద్యులు ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, జీర్ణకోశ, సాధారణ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వెనిగళ్ల చంద్ర శేఖర్ ,ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ శివరామకృష్ణ, ప్రముఖ నెఫ్రాలజీస్టు డాక్టరు భారతి కాసినబోయిన, చీఫ్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్, ఎన్ పి దిలీప్ కుమార్, ప్రముఖ ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ సి హెచ్ వెంకట్, ప్రముఖ యూరాలజిస్టు డాక్టరు అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ భారత్‌లో పేట సిఐ

**జగ్గయ్యపేట ఫిబ్రవరి15 సూర్య న్యూస్ :** స్వచ్ఛ భారత్,స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లో భాగంగా జగ్గయ్యపేట పోలీసు సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు వ్యక్తిగతంగా




పిచ్చి మొక్కలు తొలగించి,పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను,,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని,ఇది ప్రతి ఒక్కరి భాధ్యత అన్నారు. స్వచ్ఛా భారత్,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల అవేర్నెస్ కోసం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబాన్ని పరామర్శించిన....

# వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్







**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** మండలంలోని అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తూ హత్యకు గురైన కురువ బండారి ఈరన్న కుటుంబాన్ని శనివారం కర్నూలు జిల్లా వైకాపా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ పరామర్శించారు. ఇందులో భాగంగా కురువబండారి ఈరన్న కుటుంబాన్ని ఆమె పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయల నగదును అందించారు. అదేవిధంగా కురవబండారు ఈరన్న భార్య కు సొంతంగా కుటుంబాన్ని పోషించుకోవడానికి చేదోడుగా ఉంటుందని ఉద్దేశంతో జిగ్జాగ్ కుట్టు మిషన్ ను అందించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని అందించి తనవంతుగా సహాయ సహకారాలను అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు.

**అరికెర మాల మల్లేశ్వర దేవాలయం నిర్మాణానికి 11వేల విరాళం...** మండలంలోని అరికెర గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం కొరకు పదకొండు వేల రూపాయల నగదును జిల్లా వైకాపా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ అందించారు. అలాగే స్వామివారిని దర్శించుకుని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**కృష్ణా /మచిలీపట్నం బ్యూరో ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** మచిలీపట్నం పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని కృష్ణాజిల్లా వైద్యాధికారిణి ఎస్. సెర్మిష్టా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం





ప్రవేశపెట్టిన ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకా ర్యాలయం భవనం పైన పేరుకుపోయిన చెత్తాచెదారాలను జిల్లా వైద్యాధికారిణి సిబ్బందితో కలిసి శనివారం తొలగించారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని, ఇంటి పరిసరాల పరిశుభ్రతతో కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో 104 నోడల్ అధికారిణి విజయభారతి, 104 మచిలీపట్నం డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కాలారి శ్రీనివాస పెరుమాళ్ళు, వైద్యాధికారులు నిరీక్షణ, అరుణ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన ఆటోలలో
# ప్రచార కార్యక్రమం

**యాడికి ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ఉత్తర్వులు మేరకు శనివారం యాడికి గ్రామం



చెన్నకేశవ స్వామి ఆలయం ముందు సైబర్ సురక్ష అవేర్నెస్ ప్రోగ్రాం టాం టాంలో భాగంగా రెండు ఆటోలకు సైబర్ సురక్ష బ్యానర్ను కట్టి అక్కడ ఉన్నటువంటి ప్రజలందరినీ సమకూర్చి సైబర్ సురక్ష గురించి వివరించడమైనది. ఈమధ్య ప్రజలు చాలామంది సైబర్ నేరాలకు గురవుతున్నందున యాడికి మండలంలోని అన్ని గ్రామాలకు మరియు అన్ని పట్టణాలలో సైబర్ నేరాలపై మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తారు కాబట్టి ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి వాటిని పాటించి సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండవలెనని పోలీస్ వారు విజ్ఞప్తి చేయడమైనది.

# కోడ్ అమలులో ఉదాసీనంపై ఫిర్యాదు

## టిడిపి జిల్లా కార్యదర్శి సుధీర్ బాబు

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల కోడ్ అమల్లో ఉంచని తెదేపా నాయకులను పక్కన పెట్టిన కలెక్టర్ లక్ష్మీశ వైకాపా నేతను అనుమతించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచి, తెదేపా జిల్లా కార్యదర్శి జిల్లేపల్లి సుధీర్ బాబు తెలిపారు. పెనుగంచిప్రోలులో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో ఆయన చెత్త సంపద కేంద్రం, ఉద్యానవనాన్ని పరిశీలించారు. అపుడు కలెక్టర్ వెంట సర్పంచి వేల్పుల పద్మకుమారి భర్త, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవి కుమార్ ఉన్నారు. ఆయనే దగ్గరుండి పలు విషయాలను కలెక్టర్ కు వివరించారు. ఆ తర్వాత కలెక్టర్ ప్రభుత్వ ప్రోత్సాహంతో సాగు చేసిన నిమ్మ తోట పరిశీలనకు వెళ్లారు. అక్కడ తెదేపా నాయకులు కొందరు ఆయన్ను కలిసి మునేరు వరదలకు ఎత్తిపోతల పథకం ఆగిపోయింది. మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. అప్పుడు కలెక్టర్ వారితో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మీరు రావద్దు.. నేను వెళ్లి పరిశీలన చేస్తానని చెప్పడంతో వారు వెనుదిరిగారు. కానీ వైకాపా నేత రవికుమార్ తో కలిసి పార్కు, చెత్త సంపద కేంద్రం పరిశీలించిన విషయం తెలియగానే వారు కొంత అసంతృప్తికి గురయ్యారు. ఈ విషయమై ముఖ్యమంత్రికి, మంత్రి లోకేశ్ కు ఫిర్యాదు చేసినట్లు సుధీర్ బాబు తెలిపారు. కలెక్టర్ ను తప్పుదోవ పట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ పై ఎన్నికల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజేశారు.

## స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ఉద్యోగులతో
# ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ –డీకే బాలాజీ

**కృష్ణా / మచిలీపట్నం బ్యూరో ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** శనివారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ మీటింగ్ హాల్ లో పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త వేరు చేయటం పై



అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగులచే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రతిజ్ఞ చేయించారు. నేను పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణకు శ్రమదానం చేసి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధించే నా సంకల్పానికి కట్టుబడి ఉంటానని, మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డీవో కే స్వాతి, కలెక్టరేట్ పరిపాలనాధికారి వీరాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మ వెంకటరమణ భౌతికయానికి
# నివాళులర్పించిన ముక్కా వరలక్ష్మి

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని బొజ్జవారి పల్లి గ్రామానికి చెందిన కొమ్మ వెంకటరమణ రావ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి



కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి నివాళులర్పించి వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు మండల అధ్యక్షులు కొమ్మ శివ ఎన్ డి ఏ కూటమి నాయకులు నాయుకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు గద్వాల్ సోమన్న పై చర్యలు తీసుకోవాలి..?

### విద్యార్థులకు చదువు నేర్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం..!...పాత్రికేయులు సమస్యపై మండల విద్యాధికారి తెలియజేసిన ఫలితం శూన్యం..?

### జిల్లా అధికారులు త్వరగా స్పందించి ఉపాధ్యాయుడిపై తమ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్

**పెద్దకడబూర్ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కంపాడు గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థులకు విద్యను నేర్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నాడని గ్రామంలో ని గ్రామ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఉపాధ్యాయుడు గద్వాల్ సోమన్న హృదయ రాగాలు పుస్తకాలకు పూర్తిగా విద్యార్థులకు విద్యను అందించడం లేదని ప్రభుత్వం ఉద్యోగం పక్కన పెట్టి పూర్తిగా కవిత పుస్తకాలు కే లీనం అయిపోయారు. విద్యార్థులకు విద్యను అందించకుండా వేలకు వేలు జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు విద్యను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అని ఆ గ్రామంలో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నా యి. తన రాసిన రచనాలను ప్రతిరోజు పత్రికలో వస్తాడంటూ గద్వాల్ సోమన్న పైన ఆరోపణలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఇదే విషయంపై గతంలో కూడా తోటి పాత్రికేయులు విద్య శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మీడియా మిత్రులు విద్యార్థులకు చదువు అందించకుండా గద్వాల్ సోమన్న ని అడిగినందుకు విలేకరుల మీద అసత్య ప్రచారాలు చేసి నింద మోపియాడని మండలంలో విద్య శాఖ అధికారి ఎంఈఓ కి ఆయన మీద ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని మీడియా మిత్రులు తెలియజేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయు డిపై పై తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.




## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, బ్రాహ్మణ క్రాక గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ భవనాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. శనివారం జలదంకి మండలం బ్రాహ్మణ కాక గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా



పంచాయతీలలో నెలకొల్పిన చెత్త నుండి సంపద కేంద్రాలను వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందన్నారు. జలదంకి మండలంలో నాలుగు చోట్ల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని తడి పొడి చెత్త లను సంపద కేంద్రాలకు తరలించి ఈ వ్యర్థాల ద్వారా ఎరువును తయారు చేసే, సంపద సృష్టించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలోని మహిళలు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న డస్ట్ బిన్నులను వాడి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. మండలంలోని 17 పంచాయతీలలోని చెత్త నుండి సంపద కేంద్రాలను ఉపయోగం లోనికి తీసుకురావడం జరుగుతుందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య వంతమైన జీవితం గడపాలని తెలియజేశారు. గ్రౌండ్ వాటర్ ను పెంపొందించుకునేందుకు మండలంలో మూడు గ్రామాలలో 100 ఇంకుడు గుంటలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకొని నీటిని సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వీరభద్రుని బోణం

### మోడేకూరులో చింతపల్లి సత్తిపండు జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న బండారు శ్రీనివాస్

**కొత్తపేట ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** మండలం మోడేకూరులో వీరభద్రుని బోణం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు చింతపల్లి



సత్తిపండు ఇంట జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరభద్రుని బాణంలో స్వామివారిని పల్లకిపై ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వీరభద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు కంఠంశెట్టి చంటి, చేకూరి కృష్ణంరాజు, గారపాటి శ్రీనివాస్ చౌదరి, చిక్కం శివాజీ నాయుడు, వక్కపట్ల చందు తదితరులు పాల్గొన్నారు.

# మంటలు చెలరేగి తల్లి పెద్ద కుమారుడుకు గాయాలు

**ఆత్రేయపురం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** పెట్రోల్ ఒలిగి మంటలు చెలరేగి తల్లి కుమారులకు గాయాలైన ఘటన లోల్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండలం లొల్ల గ్రామానికి చెందిన చిట్టూరి లక్ష్మీకాంతం, వయస్సు 48 సంవత్సరాలు, ఈమెకు ముగ్గురు పిల్లలు సంతానం. భర్త చనిపోయి సుమారు 20 సంవత్సరాలు అవుతుంది. ఈమె లొల్ల గ్రామంలో



ఇంటి వద్ద కిరణా షాపు నడుపుతుంది. శుక్రవారం రాత్రి 14 తేది సుమారు 8 గంటల సమయంలో ఇంటిలోని పెట్రోలు బాటిల్ లో ఉన్న పెట్రోల్ పొరపాటున ఒలిగి, మంటలు చెలరేగడంతో లక్ష్మీకాంత మంటల్లో చిక్కుకోగా, మంటలలో ఉన్న తల్లిని చూచి కుమారులు ఇద్దరు మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదంలో పెద్ద కుమారునికి, తల్లి లక్ష్మీకాంతమునకు గాయాలు కావడంతో ఇద్దరిని 108 అంబులెన్స్ లో కొత్తపేట హాస్పటలో జాయిన్ చేశారని, చిన్న కుమారుడైన స్వామి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ఐ .ఎస్ రాము తెలిపినారు.

# రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య


**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గ, రైతులకు సకాలంలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే తాతయ్య అన్నారు. శనివారం జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి కృష్ణా నది ఒడ్డున నిర్మిస్తున్న వేదాద్రి ఎత్తిపోతల పథకం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ



జరుగుతున్న పనులపై అధికారులతో సమీక్షించి మ్యాప్ ను పరిశీలించారు. ఎత్తిపోత పథకంతో పాటు పైపు లేని పనులను ఆయన పరిశీలించారు, లిఫ్ట్ స్కీము కు సంబంధించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఫలితంగా స్కీం పనులు పూర్తి చేసి తద్వారా ఆయకట్టు రైతులకు పుష్కలంగా సాగునీరు అందించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో డిసి 1 వైస్ చైర్మన్ మన్నే నారాయణరావు, బండి వంశీ, కన్నా జానకిరామయ్య, కన్నా రవి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన
# మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** లక్ష్మీనరసింహ కళ్యాణ మండపం నందు నరేంద్ర ప్రత్యూషా ల వివాహానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు



కొరముట్ల శ్రీనివాసులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లింగాలలో స్వచ్ఛ- ఆంధ్ర, స్వచ్ఛ- దివస్ అవగాహన ర్యాలీ

**లింగాల ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** ప్రతినెలా మూడోశనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజలభాగస్వామ్యంతో విజయవంతం చేయాలని, లింగాల ఇంచార్జి ఎంపీడీవో లోకేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛా%శీ%ధ్రలో భాగంగా ఈనెలలో సోర్స్ రిసోర్స్ ఇతివృత్తంతో చేపట్టిన ఈకార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం, మనచుట్టూఉన్న పరిసరాలను శుభ్రంగాఉంచి, దోమలుపెరగకుండా చూడడం, మొక్కలపెంపకాన్ని విస్తృతంగా చేపట్టి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయడం ద్వారా మనఇంటినే కాకుండా,మొత్తం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచినప్పుడే స్వచ్ఛాంధ్ర స్వప్నం సాకారం అవుతుందని, అదేవిధంగా అడవులను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల, జంతువుల ఆవాసాలను ధ్వంసం చేయడం, అడవులలో నీటివనరులు లేకుండా చేయడం తదితర మానవ దుశ్చర్యల



వల్ల చిరుతపులు లాంటి వన్యప్రాణులు మన ప్రాంతంలోకి చొరబడుతున్నాయని, స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అటవీ పెంపకం పై శ్రద్ధ చూపాలని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ – ఆంధ్ర స్వచ్ఛ-దివస్ కార్యక్రమంలో భాగం గా లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలు నుండి మండలస్థాయి అధికారులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించి, పచ్చదనం పరిశుభ్రత, క్లీన్లినెస్ డ్రైవ్ యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో లోకేశ్వరరావు, ఈ వో ఆర్ డి ఫ్లోరెన్స్ ఫెబి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ సాతుపాటి ప్రసాద్, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీవో గంగరాజు ,వెలుగు ఏపీఎం రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండలకార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం కావాలి

### ఎంపీడీవో వెంకట రామన్

**ఆత్రేయపురం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా గ్రామాలు తీర్చేదిద్దే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో బి.కే.ఎస్ వెంకట



రామన్ అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఎంపిడిఓ వెంకట రామన్, ఎఒ వి.రామ స్వారూప్ మొక్కలు నాటారు. ఈ సందర్భముగా ఎంపిడిఓ వెంకట రామన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతలో ముందడుగు వేయాలన్నారు. గ్రామాలను అగ్రగామిగా నిలపాలని ఇంటింటా నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు.దానిలో తడి చెత్త, పొడి చెత్త వేరే చేయాల్సిన అవసరం ఉందని అయన అన్నారు. చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే మన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమములో ఇ.ఓ (పి.ఆర్.ఆర్.డి) ఇన్ చార్జి, యు.చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి వై.విజయ్, మంత్రిత్వ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ సేవ కేంద్రాలు తనిఖీ చేసిన ఈ-డీఎం ప్రశాంత్

**మహబూబాబాద్ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం ప్రశాంత్ అన్నారు. ఈఎస్డి కమిషనర్



మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డ్ సేవ మరియు మీ సేవ కేంద్రాల పని తీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, టీజీటీఎస్ డి ఎం రఘుపతి మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రం వద్ద గల ప్రభుత్వ ఈ సేవ సెంటర్ ను, బయ్యారం మండలంలోని మీ సేవా కేంద్రాలను,ఆధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

### రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని

# గ్రామస్తుల ఆందోళన

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**మహబూబాబాద్ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** మండలంలో రోడ్డు అభివృద్ధి పనులకు గాను ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్డు పనులు మొదలుపెట్టి ఐదు నెలలు



కావస్తున్న రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో రోడ్డుపై కంకర వేసి ఉండడంతో అటువైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శనివారం వెంకటరాంపురం గ్రామంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చౌక్లా తండ నుండి బయ్యారం మండలం కేంద్రం వరకు బిటి రోడ్డు పనులు పాత బిటిని తొలగించి కంకర పరచడంతో అటువైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు .వెంటనే రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల సబ్ డివిజనల్ కమిటీ సభ్యుడు రామచంద్ర మురళి దొడ్డి తిరుమలేష్ .బొల్లం సోమక్క. కొండ సాయమ్మ, దిడ్డిలింగయ్య. వల్లాల బిక్షం సింధు శోభన్, పోతుల శ్రీహరి. అత్తునూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి సోమవారం సిద్దేశ్వరం

# భైరవకోనకు ప్రత్యేక బస్సు

**ఉదయగిరి ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** ఉదయగిరి పరిసర ప్రాంతాల్లో ప్రముఖ దైవ క్షేత్రాలైన సిద్దేశ్వరం మరియు భైరవకోనకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సు సర్వీసు



ఏర్పాటు చేస్తున్నట్లు ఉదయగిరి డిపో మేనేజర్ యం శ్రీనివాసరావు తెలిపారు. నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సూచనల మేరకు ముడమాల రమేష్ రెడ్డి అభ్యర్థన మేరకు సర్వీస్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయగిరిలో ఉదయం 7 గంటలకు సిద్దేశ్వరం కు బయలుదేరుతుందని, 9.30 గంటలకు సిద్దేశ్వరంలో బయలుదేరి భైరవకోన కు 11 గంటలకు చేరుతుందన్నారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు భైరవకోనలో బయలుదేరి 2 గంటలకు ఉదయగిరి కి చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి బిజెపి మండల అధ్యక్షులు మోటపోతుల చెన్నయ్య యాదవ్, సిద్దేశ్వరం ప్రధాన అర్చకులు సిద్దయ్య స్వామి, ఉదయగిరి ఖండ సమర సత సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రపై చిత్రలేఖనం

**వేంపల్లె ఫిబ్రవరి 15సూర్య న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై స్థానిక జడ్పీ బాలుర ఉన్నత



పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం ద్వారా అవగాహన నిర్వహించినట్లు డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ తెలిపారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు పెంపకం, నీటి సరఫరా, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై విధ్యార్థులు చిత్రలేఖనం వేశారు. వీరి పట్ల పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అలాగే డ్రాయింగ్ మాస్టర్ ని ప్రోత్సాహించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

### సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు

**కృష్ణా / మచిలీపట్నం బ్యూరో ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు అన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి పూర్తయ్యేవరకూ ప్రతి అంశాన్నీ వారు పరిశీలించి సాధారణ పరిశీలకులకు నివేదిక పంపాల్సి ఉంటుందన్నారు.కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో శనివారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సూక్ష్మ పరిశీలకు (మైక్రో అబ్జర్వర్సు) కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన కృష్ణా- గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను, నిబంధనలను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికకు జిల్లాలో 77 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పోలింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు సూక్ష్మ పరిశీలకులను నియమించమ న్నారు. సూక్ష్మ పరిశీలకులు ముందుగా ఆయా పోలింగ్



కేంద్రపరిధిలో కనీస సౌకర్యాలను తనిఖీ చేసి సాధారణ పరిశీలకులకు నివేదిక ఇవ్వటం జరగాలన్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. సీక్రసీ ఆఫ్ ఓటు ఉండేలా చూడాలని, నిబంధనలు మేరకు ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ బూత్‌లో ఎన్నికల సిబ్బంది, పోలింగ్ ఏజెంట్‌లు ఎవరికి కేటాయించిన సీట్లలో వారు కూర్చోవాలని తెలిపారు. పోలింగ్ బూత్ లోకి వచ్చిన ఓటర్లతో ఏజెంట్లు కాకుండా ఎన్నికల సిబ్బంది మాత్రమే మాట్లాడాలని సూచించారు. బూత్‌లో ఎలాంటి క్యాంపయిన్ జరగకూడదని, లోపలకు మొబైల్ ఫోన్‌లను అనుమతించకూడదని చెప్పారు. పార్టీ గుర్తులు, రంగులు, కండువాలు, జెండాలు వంటివి ఉండకూడదన్నారు. పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల దూరం లోపల ఎలాంటి ప్రచారం జరగకూడదని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లు అభ్యర్థికి ఒక్కరు మాత్రమే బూత్‌లో ఉండాలని చెప్పారు.పోలింగ్ నిర్వహణలో తీసుకోవలసిన విధానాలు, జాగ్రత్తలపై మాస్టర్ ట్రైనర్ వై. మృదుల వివరించారు. శిక్షణ కార్యక్రమంలో డీఆర్వో తో పాటు కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం

### జిల్లా జడ్పీ సీఇఓ ఓబులమ్మ

**వేంపల్లె ఫిబ్రవరి 15సూర్య న్యూస్:** పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని జిల్లా జడ్పీ సిఇఓ ఓబులమ్మ అన్నారు శనివారం స్థానిక అమ్మవారిశాల వీధిలో స్వచ్ఛఆంధ్ర,



స్వర్ణఆంధ్ర కార్యక్రమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో పెరుకుపోయిన వ్యర్థాల ను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఆమె మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, ఆహ్లాదకర మైన వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ కుళాయమ్మ, ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ అధికారి సుబ్బారెడ్డి, ఏఓ సోమశేఖర్ రెడ్డి, సిబ్బంది రఘునాథ్ రెడ్డి, మల్లికార్జున, వార్డుసభ్యుడు అంజీ, డ్వాక్రా మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రజా దర్బార్ నిర్వహించిన

# ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం ఫిబ్రవరి 15సూర్య న్యూస్ :** రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ వినతులు అన్నీ సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు,కాస సాగర్, వెలగల శ్రీనివాస్ రెడ్డీ,సాధనల శ్రీను పడాల బుల్లి కొండారెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీ కాడి మాను ఆంజనేయ స్వామి ఆలయంలో

# భరతనాట్యం ప్రదర్శన



**గోరంట్ల ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** మండల పరిధిలోని బూదిలి శ్రీ కాడిమాను ఆంజనేయస్వామి గుడిలో శనివారం కర్ణాటక రాష్ట్రం గౌరీ బిదనూర్ కి చెందిన భరతనాట్య కళా మండలి వారు భరతనాట్యం ప్రదర్శించడం జరిగింది. తొలుత ఈ కార్యక్రమాన్ని గుమ్మయ్యగారిపల్లి క్రాస్ వద్దగల మారెమ్మ గుడి ట్రస్ట్ తరపున ఆలయ అర్చకులు దేవరాజు స్వామి మరియు బూదిలి కాడిమాను ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు శేఖర్ స్వామి వారి ఆధ్వర్యంలో జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూదిలి పంచాయతీ ఎంపీటీసీ ఈడిగ మంజునాథ గౌడ్, ఈడిగ రవి మరియు బూదిలి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట పై పోలీసులు దాడి

### 3800 నగదు సీజ్ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**ఆత్రేయపురం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** పేకాట రాయుళ్లపై పోలీసులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలం, రాజవరం గ్రామ శివారున పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తుల ను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 3800 నగదు సీజ్ చేసి , కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు.

### రక్తం కావలసినవారు నేరుగా బ్లడ్ బ్యాంకు కు వెళ్ళవచ్చు

# దళారులను నమ్మవద్దు : కన్నా వెంకటేష్

**ధర్మవరం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** రక్తం కావలసినవారు నేరుగా బ్లడ్ బ్యాంకుకు వెళ్ళవచ్చునని, దళారులను నమ్మవద్దని రక్త బంధం ఆర్గనైజేషన్, రజనీ ట్రస్ట్ అధ్యక్షులు కన్నా



వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థలో బ్లడ్ బ్యాంకు అందుబాటులో ఉన్నాయని, ఎమర్జెన్సీ ఉన్నప్పుడు తాము తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి నేరుగా వెళ్లి ప్రభుత్వ అనుమతి ధరల ప్రకారం చెల్లించవచ్చునని తెలిపారు. మధ్యవర్తుల ఫోన్ నెంబర్ల ద్వారా మోసపోకూడదని ప్రజలకు తెలియజేయడం జరుగుతోందని వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందే వారికి రక్తం అవసరమైతే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ అనంతపురం వారి ద్వారా 800 రూపాయలు(అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మాత్రమే), ఇతరత్రా ప్రైవేట్ ఆసుపత్రులకు 1400 రూపాయలు, అలా కాకుండా రక్తం ఇచ్చి బ్లడ్ కావలసిన వారికి 1100 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. రక్తదానం మరొకరికి ప్రాణ దానమవుతుందని, ప్రమాదాలు జరిగినప్పుడు మీరు ఇచ్చిన రక్తం వారికి పునర్జన్మను ఇస్తుం దని తెలిపారు. కావున ప్రజలు రక్తమును కొనుగోలు చేసేవారు గమనించాలని తెలిపారు.

# వైద్య శాఖ మంత్రి కి ఘనంగా ఆహ్వానం


**నంద్యాల టౌన్ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** వైద్య విద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు వై సత్య కుమార్ నంద్యాల జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు



ఆహ్వానం మేరకు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా వారికి పట్టణ కమిటీ తరపున కశెట్టి చంద్రశేఖర్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఇనుగురు రమేష్ బాబు, లక్ష్మీరెడ్డి, ఉపేంద్ర నాథ్ రెడ్డి, స్వామి రెడ్డి,గాండ్ల ఈశ్వర్, ప్రసన్న తదితరులు సన్మానించడం అయినది.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో టిడ్కో గృహాల గ్రీవెన్స్ ఏర్పాటు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో శనివారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని తిడ్కో గృహాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ముందుగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని పెడ్కో గృహాల్లో నివసిస్తున్న వారందరికీ తడి చెత్త పొడి చెత్త బయటపడవేయకుండా ఉండాలని దానికి సంబంధించిన డబ్బులను ప్రజలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అఖిల ప్రియ గతంలో టిడిపి హయంలో దోమలపై దండయాత్ర పెట్టినప్పుడు వైసీపీ నాయకులు నవ్వారు కానీ ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో దోమల వలన ఎంతో మంది కొత్త రోగాలకు గురయ్యారు అలా కాకూడదనే ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు ఈ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది మళ్లీ అటువంటి ఇబ్బందులు రాకుండా ప్రజలందరూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే అఖిలప్రియ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి ప్రజల కోసం ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ అధికారులతో పర్యవేక్షిస్తున్నాం ప్రజలు ఎవరు అనారోగ్యానికి గురికాకుండా చూసుకుంటామని తెలిపిన ఎమ్మెల్యే అఖిల ప్రియ ప్రజలకు



ఎప్పటికప్పుడు అధికారులు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు వైసిపి నాయకులకు టిడిపి నాయకుల పై బురద జల్లడం తప్ప వేరే పని ఏమీ చేతకాదు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అధికారులతో కలిసి స్వచ్ఛ అలగడ్డగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు 1392 తిడుకో గృహాల్లో చాలామంది ఇల్లు లేక రెంటుకు ఉన్నవాళ్లే ఉన్నారు కానీ లబ్ధి పొందిన వారేమో ఎక్కడో ఉండి అసలైన పేదవారికి గంటలకు ఇచ్చి హాయిగా ఉన్నారు. ఎవరైతే వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడెక్కడ వారో ఇల్లు తీసుకున్నారు అందులోనూ పెట్రోల్ బంకు ఓనర్ కూడా నిరుపేద కింద ఇండ్లు తీసుకున్నాడో వారందరి లిస్టులో త్వరలో నాకు ఇవ్వాలి అని మున్సిపాలిటీ కమిషనర్ కి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గారు తెలియజేశారు శనివారం వందమంది సమస్యలు తెలపడం జరిగింది.ఇందులో ముఖ్యంగా పెన్షన్ ఇల్లు ఆరోగ్యం కరెంట్ సంబంధించి సమస్యలు తెలపడం జరిగింది. వెంటనే అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అధికారులకు ఇచ్చి పరిష్కరించే విధంగా చూడాలని చెప్పిన ఎమ్మెల్యే అఖిలప్రియ ఇక్కడ ఏం ఏం కావాలో అన్ని తెలుసుకొని త్వరలోనే ఆళ్లగడ్డలోని అతి సుందరమందరంగా మారుస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తిడుకో గృహాల్లో చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టిస్తానని వాటర్ సమస్య లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమం లో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

-సిడిపిఓ ప్రదీప

**అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపరచాలంటూ వెల్లడి**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** పౌష్ఠిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ప్రదీప అన్నారు. శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని



ఆధ్వర్యంలో పోషణ్ బి పడాయి బి పై 3 రోజులు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ ప్రదీప మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారంతో పాటు పునాది అభ్యసన సామర్థ్యాలను కూడా మెరుగుపరచాలన్నారు. ఆహారం,ఆరోగ్యంతో పాటు విద్య కూడా ఎంతో ప్రాముఖ్యమని తెలిపారు. పిల్లలందరు పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు పిల్లలు యొక్క మేదో అభివృద్ధి ఆరు సంవత్సరాలకు 85% జరుగుతుందని, ఆ తరువాత శారీరక అభివృద్ధి ప్రారంభం అవుతుందన్నారు.మానసిక అభివృద్ధి ఆరు సంవత్సరాలలోపే జరుగుతుందని శారీరక అభివృద్ధితోపాటు మేదో అభివృద్ధి కూడా ఎంతో అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మంగమ్మ మహేశ్వరి నరసమ్మ బయమ్మ ఉషారాణి శోభ శోభ రాణి కిరణ్మయి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఏజెంట్ మోసంతో మస్కట్‌లోచిక్కుకున్న మహిళను రక్షించిన**

# ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామానికి చెందిన వేల్పూరి జ్యోతి ఉద్యోగ అవకాశం పేరుతో మోసపోయి మస్కట్



దేశానికి వెళ్లింది. ఆమెను ఇంటి పనుల కోసం తీసుకువెళ్లిన నకిలీ ఏజెంట్, అక్కడ తీవ్రమైన హింసకు గురిచేశాడు.ఈ విషయం తెలుసుకున్న అవుటపల్లి గ్రామ టీడీపీ నాయకులు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకుని వెళ్ళారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ, అధికారులతో మాట్లాడి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారుల చొరవతో, జ్యోతి జనవరి 17న స్వదేశానికి తిరిగి చేరుకుంది. ఇంటికి చేరుకున్న ఆమె గన్నవరం క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను కలసి ధన్యవాదాలు తెలిపారు.విదేశీ ఉద్యోగ అవకాశాల పేరిట మోసాలకు పాల్పడుతున్న నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.

# ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు విరాళం చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం





వెనకాల స్త్రీ రూపము కలిగి నిత్యం కాల మధ్య నుండి గంగ ప్రవహిస్తూ స్వయంగా వెలసిన జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యల తరలు వచ్చారు. అనంతరం విరాళాలు అందజేశారు. హైదరాబాద్ నగరం గచ్చిబౌలి కు చెందిన కారుణ్య చంద్రశేఖర్ మునిదీప్తి దంపతులు జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని అన్నదాన పధకమునకు రూ.10,116, అందజేయగా, అలాగే హైదరాబాద్ కు చెందిన కామసముద్రం సంపత్, హరిత దంపతులిద్దరూ కలిసి స్వామివారిని దర్శించుకుని అన్నదాన పధకమునకు రూ.10,116 ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ ఈవో భాగవతల వెంకటరమణమూర్తి దాతలకు ఆశీర్వచనం చేయించి, స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

# దళిత సర్పంచ్ పై వెల్ఫేర్ అసిస్టెంట్ దౌర్జన్యం..

**జగన్ వీరాభిమానిని నా పని తీరు ఇంతే నీ దిక్కున్న చోటు చెప్పుకో అంటూ ధీటుగా సమాధానం**

**దళిత సర్పంచ్ కి న్యాయం జరగదా అంటూ సర్పంచ్ వరలక్ష్మి శ్రీరాములు ఆవేదన**

**ఉదయగిరి ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** ఉదయగిరి నియోజకవర్గంలోని కొండాయపాలెం పంచాయతీకి సంబంధించి సత్తెనపల్లి వరలక్ష్మి శ్రీరాములు గత నాలుగు సంవత్సరాలు



నుంచి ప్రజల మధ్య ఉండి ప్రజల అవసరాలు తీరుస్తూ, విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన పెన్షన్ల ఏరివేతకు సంబంధించి వెల్ఫేర్ అసిస్టెంట్ ను లిస్టు అడగ్గా, ఆ లిస్టు నీకు ఇవ్వాల్సిన సంబంధం ఏంది, నేను నీకైతే ఇవ్వను. వార్డు నెంబర్ కి అయితే ఇస్తాను అంటూ ధీటుగా సమాధానం చెబుతూ, నేను జగన్ వీర అభిమానిని అంటూ మొబైల్లో ఫోటో చూపించి గత వైసిపి ప్రభుత్వం విధులు నిర్వహిస్తున్నాను. అలాగే విధులు నిర్వహిస్తాను, మీరు చెప్తే నేను చేయను అంటూ సర్పంచుపై దౌర్జన్యం చేసి విరుచుకుపడుతున్నాడని, దీని పైన ఉన్న అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ తన ఆవేదన వ్యక్తం చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**డోన్ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** ప్రతి మూడవ శని వారం జరిగే స్వచ్ఛ ఆంద్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను డోన్ పట్టణం, పాత పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు



ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే స్వచ్ఛ ఆంద్ర -స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. మనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందువలన మన ఇంటిలో, మన చుట్టుప్రక్కల ఉన్న చెత్త ను మూడు రకాలుగా విభజించి, ఆకుపచ్చ, నీలం, ఎరుపు రంగు డబ్బాలలో తడిచెత్త, పొడిచెత్త, ప్రమాద వస్తువులతో కూడిన చెత్తలను వేరుచేసి, మునిసిపాలిటీ వారి చెత్తబండిలో వేయాలని తెల్పడమైనది. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, బాబు, సుబాన్, వెంకట లక్ష్మి, లక్ష్మి కాంత రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్బారాయుడు, సురేష్, రాధ, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, జయసుబ్బరాయుడు , శివన్న, ఆదినారాయణ, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి,భారతి, లక్ష్మి ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# 28 ఏళ్ళ సేవా పథంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయసాధనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించడమే కాకుండా ఆ మహనీయుని కుమార్తె అయిన నారా భువనేశ్వరి ని మేనేజింగ్ ట్రస్టీ గా నియమించి, ఆమె నేతృత్వంలో రక్తదాన శిబిరాలు, ఎన్టీఆర్ ట్రస్ట్ హైస్కూల్స్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 294 నియోజకవర్గాల్లో ఎన్టీఆర్ ఆరోగ్యరథాల ద్వారా వైద్యసేవలు, ఎన్టీఆర్ జలశుద్ధి కేంద్రాలు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లక్షలాది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, గర్ల్ ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించి బాలికలకు స్కాలర్ షిప్ లు అందించడమే కాకుండా వారికోసం ఎన్టీఆర్ ఇంటర్, డిగ్రీ మహిళాకాలేజ్ లు స్థాపించడం, కోవిడ్ సమయంలో వేలాదిమందికి రిలీఫ్ ఫండ్ అందించి వైద్యసేవలు చేయడం, కర్నూలు, తిరుపతి, ఉత్తరాఖండ్, కేరళ, వైజాగ్ లలో వరదలు ముంచెత్తినప్పుడు సహాయకచర్యలు చేపట్టి అక్కడి వారిని ఆదుకోవడం, ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్యకేంద్రాల ద్వారా నిర్విరామంగా సేవలందిస్తూ పలురకాల అవార్డులు స్వంతం చేసుకోవడం మహిళా లోకానికే గర్వకారణం, తండ్రి ఆస్తిలో వాటా కోసం,



తండ్రి పదవిని పంచుకోవడం కోసం రాజకీయపార్టీలు పెడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తండ్రి పేరుతో ట్రస్ట్ పెట్టి తండ్రికి తగ్గ తనయగా రాజకీయాలకు అతీతంగా తనపని తాను చేసుకుంటూ గత 28 సంవత్సరాలుగా పేదవారి ముఖంలో చిరునవ్వులు చిందింపజేస్తూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అందరికంటే ముందు నిలబడి ప్రజాక్షేత్రంలో అహర్నిశలు సేవలందిస్తున్న నారా భువనేశ్వరి నేటితరం గృహిణులెందరికో ఆదర్శంగా నిలుస్తున్నందులకు ఆమెకు హృదయపూర్వక అభినందనలు అందజేస్తూ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ 28 వ వసంతాలు పూర్తిచేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఈ సేవా సంస్థ మరెన్నో సేవాకార్యక్రమాలు అందిస్తూ దేశానికే స్ఫూర్తిదాయకం కావాలని కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడప పార్లమెంటరీ వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్యసాయి సుబ్బరాజు, తెదేపా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికారిక సమితి సభ్యుడు బిడా.శ్రీనివాసఆచార్య, జమ్మలమడుగు విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ అభ్యుదయసంఘం అధ్యక్షులు వీరబ్రహ్మేంద్ర ఆచారి, బిసి నాయకుడు మౌలాలి,ఎస్సీ సెల్ నాయకులు బాలు, సన, సిద్ధిక్‌బి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు బద్రత పై విద్యార్థులకు అవగాహన

**నిభంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు:ఎస్సై తిరుపాల్ నాయక్**

**వేంపల్లె ఫిబ్రవరి 15సూర్య న్యూస్:** రోడ్డు బధ్రతపై విద్యార్థులకు వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ అవగాహన కల్పించారు. శనివారం స్థానిక ఆయా కళాశాలల్లో రోడ్డు బధ్రత



నిభంధనలు, పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. అనంతరం మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణిం చడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్ట్ ఉపయోగించక పోవడం, మొబ్కెల్ ఫోన్ వినియోగిస్తున్న డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విధ్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. రోడ్డు బధ్రత నిభందనలు పాటిస్తే ప్రమాదాలు నివారించ వచ్చని, ప్రతి ఒక్కరూ నిభందనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నక్కలదిన్నెలో ఘనంగా.... ఉత్సవమూర్తులకు పూజలు

**పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులు.**

**రుద్రవరం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** మండలంలోని నక్కలదిన్నే గ్రామంలో ఉత్సవమూర్తులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అహోబిల లక్ష్మీ



నారసింహస్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా గ్రామంలో ముస్తాబు చేసిన ఆయా తెలుపుల పై పల్లకిలో కొలువుదీరిన శ్రీ జ్వాలా నరసింహస్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి పారువేట పల్లకి కొలువు తీరగా తెలుపుల యజమానులు కుటుంబ సభ్యులతో కొబ్బరికాయలు పూలమాలలు సమర్పించుకోగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుపుల పై పల్లకిలో కొలువుదీరిన ఉత్సవ మూర్తులను దర్శించుకున్న భక్తులు గోవింద నామస్మరణతో ఉత్సవ మూర్తులను వేడుకున్నారు. గ్రామంలో భక్తులతో ఘనంగా పూజలు అందుకున్న ఉత్సవ మూర్తుల పారువేట పల్లకి శనివారం రాత్రికి చందలూరు గ్రామం చేరుకుంది. గ్రామ సమీపంలోకి పారువేట పల్లకి చేరుకోగానే గ్రామ సర్పంచ్ రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామస్తులు మేళ తాళాలతో పల్లకి వద్దకు చేరుకొని ఉత్సవమూర్తులకు పూలమాలలు కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పారువేట పల్లకిని గ్రామంలోకి ఘనంగా స్వాగతించారు. పల్లకి గ్రామంలోకి చేరుకోగానే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పారువేట ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వరప్రసాద్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం కావాలి. ఎంపీడీఓ

**పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం**

**నందవరం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం కావాలని, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా గ్రామాలు తీర్చేదిద్దే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ పుల్లయ్య అన్నారు. నందవరం లో శనివారం స్వర్ణ ఆంద్ర-స్వచ్ఛ ఆంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నట్లయితే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సంతోషకరమైన





జీవితం జీవిస్తారని, గ్రామాలు పరిశుభ్రమైన వాతావరణం లో ఉంటాయని ఒక మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ మూడు దశలలో తడి పొడి చెత్తను మరియు హానికరమైన పరికరాల కొరకు సేకరించడానికి ఆకుపచ్చ నీలము ఎరుపు డబ్బాలను వినియోగించాలని, వాటిని ఇంటికి వచ్చిన హరిత రాయబారులకు అందించాలని, వీధులలో ఎవరు కూడా చెత్తాచెదారం వేయకూడదని, ప్రజలు సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఒపీఆర్డి సందీప్, ఏపిఎం రాఘేంద్ర, ఏపీవో శ్రీనివాసులు , ఆర్డబ్ల్యూసీఐఈ మూర్తి , గ్రామఉప సర్పంచ్ శివప్ప గౌడ్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి , సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులమని చెప్పి బంగారు ఆభరణాలతో**

# దొంగలు ఉస్సు కాకి

**ప్రజల అప్రమత్తంగా ఉండాలి... భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 15సూర్య న్యూస్** దొంగలమని చెప్పి బంగారు ఆభరణాలతో దొంగలు పరారైనట్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భాకరాపేట రూరల్ సిఐ ఇమ్రాన్ భాష మరియు భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు మండలంలో పోలీసులమని మాయ మాటలు చెప్పిన గుర్తు తెలియని వ్యక్తులు ఓ జంట వద్ద బంగారు నగదు ఎత్తుకెళ్లిపోయిన ఘటన శుక్రవారం చిన్నగొట్టిగల్లు మండలంలో చోటుచేసుకుంది. భాకరాపేట ఎస్ఐ రాఘవేంద్ర తెలిపిన వివరాల మేరకు రొంపిచెర్ల మండలం గెర్లపల్లెకు చెందిన సుబ్రహ్మణ్యం శెట్టి



భార్య భారతితో కలిసి ద్విచక్ర వాహనంలో చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని స్వగ్రామానికి తిరిగి ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలో ఎండపల్లివారిపల్లి వద్దనున్న పెట్రోల్ బంకు వద్ద వాహనాన్ని ఆపిన కొంతమంది తాము పోలీసులమని, బంగారు నగలు వేసుకొని ద్విచక్ర వాహనంలో తిరగడం ప్రమాదం ప్రమాదకరమని, నగాలను తీసి భద్రంగా పెట్టుకోవాలని సూచిస్తూ ఒక పేపరు అందించారు. సుబ్రహ్మణ్యం శెట్టి తన చేతిలోనే ఉంగరం, భార్యా మెడలో ఉన్న బంగారు చ్కెనును ఆ పేపర్‌లో చుట్టి పెట్రోల్ ట్యాంక్ కవర్‌లో పెట్టుకుంటూ ఉండగా తామే పొట్లం కట్టి ఇస్తామని తీసుకున్నారు. ఆ పొట్లాన్ని పెట్రోల్ ట్యాంక్ కవర్‌లో పెట్టినట్లు నటించి అక్కడ నుంచి వెళ్లిపోయారు. వారు వెళ్లిపోయిన తరువాత ట్యాంకు కవరును పరిశీలించిన సుబ్రహ్మణ్యం శెట్టి తాము మోసపోయినట్లు గ్రహించి భాకరాపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. 34 గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. భాకరాపేట పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని భాకరాపేట ఎస్ఐ తెలియజేశారు. కనుక మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర ఫోన్ నెంబర్ కు9440900711. మరియు భాకరాపేటరూరల్ సిఐ ఇమ్రాన్ భాష కు 9490617880 పోలీసులకు సమాచారం తెలిపాలని భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర తెలిపారు.

# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**హిందూపురంఫిబ్రవరి 15సూర్య న్యూస్** స్థానిక పురపాలక సంఘం పరిధిలో ఉన్న 3,4,5,6,7 మరియు 29వ వార్డు ల నందు ప్రతి మూడవ శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఇంటి ఇంటికి వెళ్లి చెత్తను తీసుకొనుటకు ప్రతి వార్డులలో 12 బిన్ లు మరియు రెండు పుష్ కార్ట్ లను ఏర్పాటు చేసియున్నాము. అందులో తడి చెత్త మరియు పొడి చెత్తను వేరుగా చేసి ట్రాక్టర్ల ద్వారా ఆ చెత్తను తీసుకెళ్ళి డంప్ యార్డ్ కు తరలించడం జరుగుతుంది. అలాగే ప్లాస్టిక్ కవర్ల ను కాలువలో వేయడం వలన డ్రైనేజ్ వాటర్ బయటకు వచ్చి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. అందువలన ప్రజలు అందరూ ప్లాస్టిక్ వినియోగం చేయకుండా, చెత్తను చెత్త బండ్లకు ఇచ్చి హిందూపురం ని స్వచ్ఛ హిందూపురంగా



తీర్చిదిద్దాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సంగం శ్రీనివాసులు,కౌన్సిలర్ మంజుల, ఇర్షాద్ అహమ్మద్, ఆయూబ్, రోషన్ ఆలి, శోభన్ రెడ్డి, డిఈఈ మోహన్, ఏఈ జనార్ధన్, జిల్లా అధ్యక్షులు అంజినప్ప,మాజీ వైస్ చైర్మన్ జె పి



కె రాము, సచివాలయం సిబ్బంది మరియు టీడీపీ నాయకులు అమరనాథ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### హిందూపురం నుండి మహా కుంభమేళ ప్రయాగ రాజుకు

# ప్రత్యేక ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు

**హిందూపురం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** స్థానిక హిందూపూరం ఆర్టీసీ డిపో నుండి మహా కుంభమేళా ప్రయాగరాజుకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును శనివారం ప్రారంభించారు, కార్యక్రమంలో డిపో మేనేజర్ రామసుబ్బయ్య, మెకానికల్ ఇంజనీర్ నిశాంత్ , ట్రాఫిక్ సూపర్వైజర్ ఎస్ .ఆర్. నాయక్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా డి ఎం రామ సుబ్బయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 25వ తేది రోజున మహాకుంభమేళాకు ప్రత్యేక బస్సు నడపబడును టికెట్ కావలసినవారు, 9440834715 , 7382861542 , 7382861323. పై నంబర్లకు ఆర్టీసీ అధికారులను సంప్రదించి టికెట్ పొందాలని కోరారు.




### రెండో రోజు హెూరాహెూరీగా సాగిన

# కబడ్డీ పోటీలు

**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివా సరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు రెండో రోజు హెూరాహెూరిగా జరిగాయి. రెండో రోజు గుమ్మలదొడ్డి అండ్ మల్లవరం, అచ్యుతాపురం అండ్ మురారి, ఉప్పలపాడు అండ్ కామరాజుపేట, దివాన్ చెరువు అండ్ కామరాజుపేట జూనియర్, కె.తుంగపాడు అండ్ జగ్గంపేట, పెంటపల్లి అండ్ కన్నవరం, శ్రీరంగపట్నం అండ్ కొత్తపల్లి, ఏరుకలదిబ్బ అండ్ గాదెలపాలెం టీమ్ లు పాల్గొన్నాయి. ఇందులో కే.తుంగపాడు, మురారి, కామరాజుపేట సీనియర్, కామరాజు పేట జూనియర్, గాదెలపాలెం, మల్లవరం, కన్నవరం టీమ్ లు విజేతగా నిలిచాయి, ఓడినా టీంలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, నరేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# సచివాలయాల కార్యదర్శుల మధ్య వాగ్వాదం

### రుద్రవరం సచివాలయం

**రుద్రవరం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని మొదటి గ్రామ సచివాలయంలో శనివారం గ్రామ సచివాలయాలలో కార్యదర్శుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని మొదటి సచివాల యంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి సుబ్బారావుకు డి డి వో గా ఉన్నతాధి కారులు బాధ్యతలను అప్పజెప్పారు. దీంతో ఆయన రెండవ ,మూడవ సచివాలయాలలో సిబ్బంది విధులపై పరివేక్షణ చేస్తున్నారు. ఇందులో భాగంగానే మూడవ సచివాలయ కార్యదర్శి మల్లికార్జున రెడ్డికి ఆయన పరిధిలో ఉన్నటువంటి ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు . ఇందుకు ఇంటి పన్నుల వసూలు పై నిర్లక్ష్యం వహిస్తున్నారన్న దానిపై ఉన్నతాధికారులకు మల్లికార్జున రెడ్డి పై ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా సచివాలయ విధులకు సంబంధించిన లాగిన్ నుండి తొలగించడంతో ఆగ్రహించిన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి తనను ఎందుకు లాగిన్ నుండి తొలగించారని వాగ్వాదానికి దిగారు. దీంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి కార్యదర్శి సుబ్బారావును దుర్భాషలాడినట్లు డిడిఓ సుబ్బారావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని డిడిఓ సుబ్బారావు తెలిపారు .



# ఎమ్మెల్యే బత్తుల ఆదేశానుసారం

### నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**తూర్పుగోదావరి/ కోరుకొండ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** బత్తుల బలరామకృష్ణ ఆదేశానుసారం కోరుకొండ గ్రామంలో మండల అధ్యక్షులు అడ్డాల శ్రీను ఆధ్వర్యంలో కోటి గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల పేరాబత్తుల రాజశేఖరం గార్కి మీ అమూల్యమైన ఓటును వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మండలాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృతంగా ప్రచారం చేసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లకి పాంప్లేట్ ప్రతి ఒక్కరికి ఇచ్చి ఓటు అభ్యర్థించడం జరిగింది. వీరి వెంట ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పాత పేట హైస్కూల్ నందు జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం

**డోన్ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** పట్టణం లో పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభం అయిన సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ విజయరామరాజు గారు మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు సంబంధించి వేరువేరుగా కంటెంట్ పై, కష్టమైన టాపిక్ లకు సంబంధించి చర్చా కార్యక్రమం నిర్వహించమన్నారు. సి మరియు డి గ్రేడ్ విద్యార్థులను దత్తత తీసుకుని, వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించమని,నైపుణ్యము పెంపొందించే కార్యక్రమా లను ఏర్పాటు చేసుకుని విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నామన్నారు. మంచి ప్రాక్టీస్ లను గుర్తించి అభినందించమన్నారు. ఆ తరువాత వీడియోలను ప్రదర్శించారు.డోన్ మండల విద్యాశాఖాధికారి 2 రామ్ నరసప్పగారు అబ్జర్వర్ గా హాజరైనారు. చివరికి కమీషనర్ గారు రివ్యూ చేశారు. ఈ సమావేశంలో సబ్జెక్టు వారిగా రిసోర్స్ పర్సన్స్ సుబ్బారెడ్డి, వెంకట రమణ,అల్లిపీరా, లక్ష్మి కాంతరెడ్డి, రఘునాథ్, శ్రీనివాసులు, దేవేంద్రప్ప, ప్రసాద్, శ్రీలత, నోడల్ ఆఫీసర్ గా రామాంజనేయులు, డోన్ పాత పేట హైస్కూల్, పాత పేట ప్రాథమిక పాఠశాల, కొండ పేట, గోసానిపల్లె, చింతలపేట, కొచ్చెరువు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబాన్ని పరామర్శించిన

# జిల్లా యూనియన్ నాయకులు

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అరికెర గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబాన్ని శనివారం జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షుడు అంజిబాబు,ప్రధాన కార్యదర్శి వీరేష్ గౌడ్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి. నారాయణ స్వామి పరామర్శించారు. చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు జరగడం, దాడులకు, హత్యలకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు. ఇలాంటి హత్య లను ప్రజలు వ్యతిరేకించాలన్నారు. ఈరన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకొని 50లక్షలు ఎక్స్‌గ్రెసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఈరన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సహకారంతో ఈరన్న కుటుంబానికి 50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో వీరేష్, పెద్దయ్య, మల్లప్ప,మునిస్వామి,స్వామిదాసు, హనుమంతు,సురేంద్ర, ఆంజనయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



### ఏరిగేరి గ్రామంలో

# స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**కౌతాళం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఏరిగేరి గ్రామంలో ఎంపీడీవో సుబ్బరాజు ,ఏవో సత్యన్న పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కీలకమైన చెత్త నుండి సంపద తయారీ కేంద్రంపై అవగాహన కల్పించి తడి చెత్త, పొడి చెత్త వ్యర్థాలను వేరు వేరు డస్ట్ బిన్స్ లో వేసి వాటిని అందించే మంచి అలవాటు చేసుకోవాలని ప్రజలకు తెలియజేసి వారితో స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించి అనంతరం ర్యాలీగా వెళ్లి (%ూబౌజ%) చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎరిగేరి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రామలింగ , టిడిపి గ్రామ అధ్యక్షులు బసవరాజు మరియు సచివాలయం ఉద్యోగులు,ఉపాధి హామీ కూలీలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







### ఆధార్ క్యాంపును

# సద్వినియోగం చేసుకోండి

### ఇన్చార్జ్ ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం

**రుద్రవరం ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** 0 ,6 వయస్సు కలిగిన చిన్నారులకు నూతన ఆధార్ కార్డుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో 0,6 వయస్సు కలిగి ఉన్న చిన్నారులకు నూతన ఆధార్ కార్డులను పొందేందుకు ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 18 ,19 ,20, 21 తేదీలలో కోటకొండ, శ్రీరంగాపురం, చిత్రేనిపల్లె, ఆలమూరు గ్రామ సచివాలయాలలో ఆధార్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు దండోరా రూపంలో లేదా సమావేశాల ద్వారా కానీ సమాచారాన్ని తెలియజేయాలన్నారు. ప్రత్యేక ఆధార్ క్యాంపులకు అంగన్వాడి కార్యకర్తలు తప్పకుండా తల్లిదండ్రులకు తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా దోహదపడాలని ఆయన తెలిపారు.



### అనధికార వ్యక్తుల చేతిలో

# మోసపోవద్దు

### అధికారిక సమాచారం లేనిది ఎవరికి ఎటువంటి జిరాక్సు ఇవ్వవద్దు

### చేనేత జౌళి శాఖ ఏడివో పూల శ్రీనివాసులు

**యాడికి ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** మండల కేంద్రంలో గత కొన్ని రోజుల కిందట చేనేత కార్మికులతో మీ అకౌంట్ కు అమౌంట్ వస్తుంది అని చేనేత కార్మికుల జిరాక్సు తీసుకున్న వ్యక్తి ఇంటి వద్దకు శనివారం జౌళి శాఖ అధికారుల ఆదేశాలతో ఏడిఓ పూల శ్రీనివాసులు అతనికి జిరాక్సు మరియు అమౌంట్ ఇచ్చిన చేనేత కార్మికులతో కలసి వెళ్లడం జరిగింది. అతను ఇంటిదగ్గర లేకుండా ఎక్కడికో వెళ్లిపోవడం జరిగింది. అతనిని ఫోను ద్వారా సంప్రదించి ఏడీవో పూల శ్రీనివాసులు మాట్లాడడం జరిగింది. అతనితో మాట్లాడుతూ తీసుకున్న జిరాక్స్ లన్నీ చేనేత కార్మికులకు వెనక్కి ఇచ్చేయాలని వారితో వసూలు చేసిన వంద రూపాయలను కూడా వెనక్కి ఇవ్వాలని లేకపోతే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని ఇకమీదట ఇటువంటి పథకాలు ఏవైనా వస్తే అఫీషియల్ గా మా చేనేత జౌళి శాఖ ఆఫీసు నుంచి మీ ఊరికి వచ్చి మేమే చెబుతామని, ఇటువంటి అనధికార వ్యక్తులను నమ్మి ఎటువంటి జిరాక్సు అందజేయవద్దని చేనేత కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బడిగించల హేమంత్ కుమార్,బండారు హరికృష్ణ, చెన్నా వెంకటసుబ్బయ్య, సిరివెళ్ల హరికృష్ణ, కాసెట్టి శ్రీనివాసులు, బండారు లోకేష్, పబ్బా బాలకృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.



### గోదావరి బోటు మత్స్యకారుల సంక్షేమ....

# సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తా...శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమహేంద్రవరం (రూరల్) ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మత్స్యకార కుటుంబాలకు అందజేసి వారి అభ్యున్నతకు కృషి చేస్తానని రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. స్థానిక పుష్కరాల రేవులో గోదావరి బోటు మత్స్యకారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గోరంట్ల హాజరయ్యారు. సంఘ అధ్యక్షులుగా మల్లాడి ఆంజనేయులు, కార్యదర్శిగా పాలెపు తులసీదాస్, ఉపాధ్యక్షులుగా మల్లాడి సతీష్, సంయుక్త కార్యదర్శిగా మల్లాడి సుబ్బు, కోశాధికారిగా నాటి రామకృష్ణ, సభ్యులుగా బాలసడి ధర్మారావు, ఆకుల ఈదులయ్య, పాలెపు శ్రీను, మల్లాడి సూర్యరావు, పెమ్మడి పోసియలు ప్రమాణస్వీకారం చేశారు ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మత్స్యకారుల నిత్యం గోదావరి, సముద్ర గర్భంలోకి వెళ్లి ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కొంటూ చేపలు వేటాడుతున్నారని, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేసే అనేక సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తానని, మత్స్యకారులు తమ పిల్లలను వేటకు పంపకుండా బాగా చదివించాలని సూచించారు. బాగా చదువుకుంటే రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు లభిస్తాయని, జీవితంలో ఉన్నతంగా ఎదిగే విధంగా ఆలోచన చేయాలని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గం ఎమ్మెల్యే గోరంట్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వై ఎస్ ఆర్ సి పి కార్యకర్తలపై నాయకులపై జరుగుతున్న

# దాడులను వేధింపులను చూస్తూ ఊరుకోం

**టిడిపి నాయకుల అరాచకాలు దౌర్జన్యాలు చూస్తూ ఊరుకోం**

**పోలీసు అధికారులు న్యాయం చేయకపోతే నిరసనకు దిగుతాం**

**మాజీ ఎమ్మెల్యే లు శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి రెడ్డి**

**నంద్యాల ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై నాయకుల పై దాడులు చేస్తూ అన్యాయంగా



వ్యవహరిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎస్డిపిఓ ఎస్పి మంద జావలి ఆల్ ఫోన్స్ ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీశైలం మరియు నంద్యాల నియోజకవర్గాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితిని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై నాయకులపై టిడిపి నాయకులు దాడులు చేస్తూ పోతుంటే తాము చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమని టిడిపి అరాచకాలను అడ్డుకుంటామని ఎంత దాకా అయినా సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త, రైతు పుల్లయ్య తనను టిడిపి నాయకులు రామలింగారెడ్డి ఎమ్మెల్యే ప్రోద్భలంతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందులు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడుతూ సెల్ఫీ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తెలిసిందే. ఈ ఘటనలో పుల్లయ్య ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో హాస్పిటల్లో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి బాధితున్ని హాస్పిటల్లో కలిసి పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో జరుగుతున్న అరాచకాలను దౌర్జన్యాల గురించి నంద్యాల జిల్లా ఎస్పీ మంద జావలి ఆల్ఫోన్స్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పరిస్థితిని వివరించడం జరిగిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లోని రైతు వైఎస్ఆర్సిపి కార్యకర్త పుల్లయ్యను ఎమ్మెల్యే ప్రోద్భలంతో టిడిపి నాయకులు వేధింపులకు గురి చేస్తున్నారని దానిని తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం ఎంతో బాధాకరమన్నారు. ఈ విషయంపై బండి ఆత్మకూరు ఎస్సై బాధితుడు పుల్లయ్య యూరియా కొరతతో ఆత్మహత్య ప్రయత్నం చేశాడని అసత్యపు స్టేట్మెంట్తో కేసును నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ విషయాన్ని ఏఎస్పి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కోరడం జరిగిందన్నారు. అలాగే మసీదుపురం గ్రామంలో ఇటీవల వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఇంటి పైకి టిడిపి నాయకులు వెళ్లి దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేశారని, అయితే ఈ ఘటనలో దాడి చేసిన వారే బాధితులపై కేసులను నమోదు చేయించడం దుర్మార్గమని అన్నారు. దీనిపై ఎస్డిపిఓ ఏఎస్పి మంద జావలి విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరడం జరిగింది అన్నారు. టిడిపి పాలనలో రోజురోజుకు దుర్మార్గాలు దౌర్జన్యాలు ఎక్కువ జరుగుతున్నా యన్నారు. అలాగే నంద్యాల జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో కూడా టిడిపి నాయకుల దౌర్జన్యకాండ పెరిగిపోతుందని పోలీసు అధికారికి వివరించారు. పోలీస్ అధికారులు న్యాయం పక్షాన నిలవాలని న్యాయం చేయకపోతే తమ నిరసన గలాన్ని వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. కొన్ని మండలాలలో పోలీస్ స్టేషన్లో ఎస్సైలు టిడిపి కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారిపై కూడా పోలీసు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని, న్యాయం వైపు నిలవాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో సమస్యలను ఏఎస్పి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ఐపీఎస్ అధికారిగా ఉన్న మంద జావలి ఆల్ఫోన్స్ నేరుగా నంద్యాలకు పోస్టింగ్ కావడం శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు. విధుల పట్ల నిబద్ధతతో అలసత్వం లేకుండా న్యాయం వైపు ఆమె ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల మండలం రాయమాల్ పురం గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనపై ఏఎస్పికి వివరించడం జరిగిందని, పేద ఇళ్ల పై టిడిపి నాయకులు దాడులు చేశారని, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాకూడదని, చట్టాన్ని ఎక్కడైనా అలసత్వం లేకుండా సంబంధిత అధికారులు అమలు చేయాలని, తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి కార్యకర్తలను అనుబంధంగా ఉన్న నాయకులను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నాయకులపై కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అన్యాయాన్ని అణచివేసేందుకు పోలీసులు కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు న్యాయం వైపు నిలబడకపోతే నిరసన గలాన్ని తమ గొంతుకను వినిపించాల్సి వస్తుందని, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కృష్ణారెడ్డి, గని కరీం, సోమశేఖర్ రెడ్డి పార్థుడు, జిక్రియా, రాయమల్పురం భాష, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా అధికారులు పరిశుభ్రత పై శ్రద్ధ చూపాలని



జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అన్నారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో డీఆర్వో జె.వెంకటరావు కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వివిధ విభాగాలు, పౌరసరఫరాలు, వికాస కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం కింద శుభ్రం చేశారు. కార్యాలయాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. కంప్యూటర్లు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో సిబ్బంది అందరూ చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు ప్రకృతి వనరులను భవిష్యత్ తరాలకు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా అంతటా స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడో శనివారం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రహదారులు, ప్రధాన కూడళ్లు, మురికి కాలువలు, తాగునీరు వంటి వద్ద పేరిగిపోయిన చెత్త, ఇతర పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ అధికారులు నిత్యం కార్యకలాపాలు నిర్వహించే తమ కార్యాలయాలు ఆవరణలోని ఖాళీ ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. దీని ద్వారా కార్యాలయాల్లోకి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వికాస పీ డీ కె లచ్చారావు, కలెక్టరేట్ ఏఓ, రామ్మోహన్ రావు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాలు, వికాస సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగ నోట్లు ముఠా గుట్టు రట్టు కోటి రూపాయలకు పైగా

# నకిలీ కరెన్సీ స్వాధీనం

**తూర్పుగోదావరి జిల్లా పోలీసులు భారీ మొత్తంలో నకిలీ కరెన్సీని స్వాధీనం...ఐదుగురు ముద్దాయిలను అరెస్టు**

**ఒక కోటి ఆరు లక్షల యాభై ఎనిమిది వేల రూపాయలు ... 1,06,58,000/- నకిలీ కరెన్సీని సీజ్**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీడి.నరసింహ కిషోర్ శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు.బిక్కవోలు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్. నుండి 756 నకిలీ 500 రూపాయల నోట్లు (రూ. 3,78,000/-) కర్రి మణికుమార్ నుండి 39,700 నకిలీ 500, 200 మరియు 100 రూపాయల నోట్లు (రూ. ఆధ్వర్యంలో, ఈస్ట్ జోన్ డి.ఎస్పి పర్యవేక్షణలో, అనపర్తి సి.ఐ. మరియు పోలీసులు బృందాలుగా ఏర్పడి ముద్దాయిల సమాచారం తెలుసుకున్నారు. అనపర్తి సి.ఐ. 07.02.2025









34/2025 యు/ఎస్ 177, 178, 179, 180, 3018(4) ఆర్/ డబ్ల్యు 3 (బి ఎస్ ఎస్) కింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారు పేరు పల్లి రాంబాబు, అంబటి పేట, బిక్కవోలు గ్రామానికి చెందినవారు.అరెస్టయిన ముద్దాయిల చిట్టూరి హరిబాబు, గోపాలరావుపేట, బాలాంతరం గ్రామం, కె గంగవరం మండలం,డా బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. శీలం కేదారేశ్వర పరిపూర్ణ శ్రీనివాస్, కుయ్యేరుగ్రామం,కాజులూరు మండలం, కాకినాడ జిల్లా చీకట్ల ఏడుకొండలు, దుగ్గుదూరు గ్రామం, కాజులూరు మండలం, కాకినాడ జిల్లా. ధోనేపూడి మధు, బెండపూడి గ్రామం, తొండంగి మండలం, ప్రస్తుతం గుంటూరు జిల్లా. కర్రి మణికుమార్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ప్రస్తుతం గుంటూరు జిల్లా. స్వాధీనం చేసుకున్న సొత్తు: నిందితుల 1,02,80,000/-)మొత్తం నకిలీ కరెన్సీ: రూ. 1,06,58,000/- అసలు కరెన్సీ: రూ. 9680/-ఇతర వస్తువులు: మారుతి సుజుకి సియాజ్ కారు, మొబైల్ ఫోన్లు - 5, ప్యాన్ కార్డ్, ఆధార్ కార్డ్, కంప్యూటర్, సి పి యు, ప్రింటర్లు - 3, లామినేటర్లు - 2, పెన్ డ్రైవ్ - 1, కంప్యూటర్ టేబుల్, స్కానర్, ఎస్బిఐ పేపర్ సీల్స్ మొదలైనవి.కేసు పూర్వాపరాలు:ఫిర్యాది రాంబాబు వద్ద ముద్దాయి హరిబాబు తన వ్యాన్ రిపేరు చేయాలని చెప్పగా, రాంబాబు అతని స్నేహితుడితో కలిసి వ్యాన్ ను గ్యారేజ్ కు తీసుకువెళ్లారు. రిపేరుకు రూ. 10,000 అవుతుందని చెప్పగా, హరిబాబు రూ. 2000 (4 నకిలీ 500 రూపాయల నోట్లు) అడ్వాన్స్ గా ఇచ్చాడు. ఆ నోట్లు నకిలీవని గుర్తించిన రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జిల్లా ఎస్పీ నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు.ఆ తర్వాత, అసలు సూత్రధారి కర్రి మణికుమార్ ను 14.02.2025 గుంటూరులో అరెస్టు చేసి, అతని వద్ద నుండి భారీగా నకిలీ కరెన్సీ, కంప్యూటర్, ప్రింటర్లు మొదలైనవి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన అనపర్తి సి ఐ ఎల్ ఐ కె సుమంత్ బిక్కవోలు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్.వి .రవి చంద్ర కుమార్, అనపర్తి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ వి. శ్రీను, రంగంపేట పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ టి. క్రిష్ణ సాయి, సిబ్బంది అయిన ఏఏ సత్య ప్రసాద్, పి .రఘు, కానిస్టేబుల్ లు అయిన ఎం.వీరబాబు, కె.తిరుమల యాదవ్, వి. త్రిమూర్తులు, వి. శివ, వి. రవి కుమార్, వి. వర ప్రసాద్, లను జిల్లా ఎస్పీ అభినందించినారు.

## బిందు సేద్యం పై రైతులకు

# అవగాహన కార్యక్రమం

**గోరంట్ల ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** మండలం లోని మలసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ సువర్ణ -అశ్వర్థ రెడ్డి ఆధ్వర్యంలో మలసముద్రం పంచాయతీ రైతు సోదరులకు



పారాగన్ ఇరిగేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా రైతు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు, డ్రిప్ కావలసిన రైతులు ఈ కంపెనీ సిబ్బంది మరియు సచివాలయం లో సంప్రదించి అప్లై చేసుకోవలసింది గా కోరుచున్నారు, ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, పారాగన్ స్టేట్ కో ఆర్డినేటర్ లు సురేంద్ర నాథ్ రెడ్డి, మరియు ఏరియా మేనేజర్ నాగరాజు, ఒడిసి చిరంజీవి,డీలర్ పి. జయరాములు మరియు అగ్రికల్చర్ %d%హార్టికల్చర్ అధికారిని పుష్పావతి మరియు ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి,సచివాలయ సిబ్బంది, రైతు సోదరులు మరియు ప్రజాప్రతినిధులు, మలసముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీతిరుపతమ్మ ఆలయంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ

**జగ్గయ్యపేట ఫిబ్రవరి15 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సూచనల మేరకు స్వచ్ఛత మిషన్ లో భాగంగా



దేవాలయ ఆవరణలో ఆలయ కార్యనిర్వహణాధికారి కిషోర్ కుమార్ దేవాలయంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## చిక్కాల లో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**చాగల్లు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని చిక్కాల గ్రామంలో చెరువు గట్టు వద్ద 18 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు



అందించారు. ఈ సందర్భంగా "భక్తే ముక్తికి మార్గం అని పేర్కొంటూ, యువత భక్తి మార్గాన్ని అనుసరించి ధర్మాన్ని కాపాడాలని సూచించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమం స్వీకరించి స్వామివారి కృపకు లైనారు అని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు సుమారుగా వెయ్యి మంది ప్రజలు మరియు భక్తులు అన్నదాన కార్యక్రమన్నికి పాల్గొన్నారు .

## మొదటి ప్రాధాన్యత ఓటు తో రాజశేఖర్ ను గెలిపిద్దాం

**ఇంద్రపాలెం ఇంటింటి ప్రచారం చేపట్టిన కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి**

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** పట్టభద్రులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కూటమి తరపున బరిలో నిలచిన రాజశేఖరానికి తొలి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి కోరారు.కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి తమ శ్రేణులతో కలిసికాకినాడ




రూరల్ నియోజక వర్గం ఇంద్రపాలెం గ్రామంలో అగ్రహారం, స్కూలు సెంటర్, జెడ్ బ్రిడ్జి, పోస్ట్ ఆఫీస్ వీధి, గొల్ల పేట, పిల్ల కాలువ రోడ్, మునలమ్మ తల్లి గుడి, మెరక వీధి, అర్జున్ నగర్, తారక రామ నగర్, డ్రైవర్స్ కాలని, నేరేలమ్మ కాలని లో ఉన్న పట్టభద్రుల ఇండ్లకు ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలలకు వెళ్లి కరపత్రాలు పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖర్ వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ప్రభుత్వ కంపెనీలలో ఉద్యోగం కల్పించడం తో పాటు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పట్టభద్రుల సమస్యలను యువత ఆశలను శాసనమండలిలో వినిపించాలంటే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాజశేఖర్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇది సాధారణ ఎన్నికల కన్నా కొంచెం భిన్నంగా ఉంటాయని ప్రతి గ్రామంలో పట్టభద్రులను గుర్తించి పోలింగ్ రోజున వారితో ఓటు చేయించాల్సిన బాధ్యత మన అందరికీ ఉందని అన్నారు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటం ఆర్థిక విధ్వంసమా

# వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి

**ఆలూరు (రూరల్ ) ఫిబ్రవరి 15 సూర్య న్యూస్:** గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం,ప్రజలకు అన్ని ,గ్రామంలోనే సేవలు అందేలా గ్రామ సచివాలయాను నిర్మించడం ఆర్థిక విధ్వంసమా అంటూ వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులకు గ్రామంలోనే భరోసా కలిపించే విధంగా రైతో భరోసా కేంద్రంను నిర్మించడం ఆర్థిక విధ్వంసమా, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని గ్రామంలోనే ఆరోగ్య సేవలు అందాలని విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించటం, ఫ్యామిలీ డాక్టర్,కాన్సెప్ట్ ఏర్పాటు చేయటం,ఆర్థిక విధ్వంసమా...గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలు ఆంగ్లవిద్యను ప్రవేశ పెట్టటం ఆర్థిక విధ్వంసమా, నాడు నేడు కింద ప్రయివేటు విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నూతన భవనాలు, నాణ్యతమైన, విద్యను ఇవ్వటం ఆర్థిక విధ్వంసమా...పేద పిల్లలు చదవాలని అమ్మ ఒడి వేయటం ఆర్థిక విధ్వంసమా, రాష్ట్రంలోనే కనివిని ఎరగని విధంగా 17 ప్రభుత్వ వైద్య ఆసుపత్రి మరియు వైద్య కళాశాలలు నిర్మించటంలో ఆర్థిక విధ్వంసమా, పేద ప్రజలు



కోసం ఆరోగ్య శ్రీ కింద 25 లక్షలు వరకు ఖర్చు అయ్యే వరకు ఉచితంగా ఇవ్వటం ఆర్థిక విధ్వంసమా,జగనన్న పాలనలో 2.73 లక్షల కోట్లు సంక్షేమ పథకాలు ద్వారా పేద ప్రజలకు అందించటం ఆర్థిక విధ్వంసమా, అంటూ ప్రశ్నించారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ లో కేవలం పెన్షన్ పథకం మాత్రమే అమలు చేసారని, మిగతా వాటి ఊసే లేదు, సంపద సృష్టిస్తా అన్న చంద్రబాబు సంపద ఎలా సృష్టి స్తాడో చెప్పటం లేదు, రాయలసీమ సాగునీరు త్రాగునీరు ఇబ్బందులు గూర్చి దృష్టి పెట్టటం లేదు, రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ఆలూరు తాలుక అభివృద్ధిపై ఏలాంటి దృష్టి పెట్టటం లేదు ఆలూరు నియోజకవర్గం అంత త్రాగు నీరు లేక అవస్థలు పడుతున్నారని, అత్యధికంగా వర్షంపై ఆధార పడే పరిస్థితి ఉంది,సరైన సాగునీరు లేక వలస వెళ్లి పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉందని కూటమి ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ గ్రామ సర్పంచ్ మొగలాల్ అరుణ్ కుమార్,కొత్తకాపు శేషాద్రి రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు హొళగేరి వెంకట్ రెడ్డి, ఎల్లార్తి అశోక్ రెడ్డి,మోహన్, యండి హళ్లి మల్లికార్జున రెడ్డి, తిక్కన,పాలక్కిరెడ్డి, రంగస్వామి, యువ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి నేత చంగల్రాయ్ తండ్రి పార్థివ దేహానికి నివాళులర్పించిన

# మండలతెలుగు తమ్ముళ్లు

**చంగల్ రాయల్ కుటుంబానికి అండగా ఉంటాం**

**నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కిషన్ చంద్**

**వెదురుకుప్పం :** మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ నక్కల్లాం పల్లి గ్రామానికి సంబంధించిన ,బెంగుళూరు ఇండ్లుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు



చంగల్ రాయులు గారి తండ్రి ఆనగంటి రాములయ్య గారు శుక్రవారం శనివారం రాత్రి స్వర్గస్తులైనారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో వెదురుకుప్పం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాంబేడు పంచాయతీ బూత్ కన్వీనర్ మోహన్ యాదవ్, పచ్చికాపలం పంచాయతీ బూత్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి,విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ యాదవ్, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు కావలి చక్రి , మారేపల్లి మురళి, వెదురుకుప్పం మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు సుభాన్ ఖాన్, పచ్చికాపలం పంచాయతీ నక్కల్లాం పల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు యోగేష్, సురేష్, లోకేశ్, గ్రామస్తులు, యువత తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### యువతిపై యాసిడ్ దాడికి పాల్పడిన

# నిందితుడు అరెస్ట్

**సంఘటన జరిగిన 24 గంటల్లో నిందితున్ని అరెస్ట్ చేయడం పై ప్రశంసలు**

**పిల్లల ప్రవర్తన పై నిఘా ఉంచండి : జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**మదనపల్లె :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన యాసిడ్ దాడి కేసులో నిందితుడిని 24గంటలు తిరగకనే అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ విద్యాశాఖ నాయుడు తెలిపారు.




గుర్రం కొండ మండలం ప్యారంపల్లెలో గౌతమిపై శుక్రవారం ఉదయం మదనపల్లెకు చెందిన గణేష్ యాసిడ్ దాడిచేసిన విషయం తెలిసిందే. ఘటనలో 24గంటలు కూడా తిరగకనే పోలీసులు నిందితున్ని అరెస్టు చేశారు. అరెస్టు వివరాలను శనివారం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ వేంకటాద్రి, డిఎస్పీ కొండయ్యనాయడు లు తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండ మండలం నడిమి కంద్రిగ పంచాయతీ ప్యారంపల్లె కు చెందిన జనార్ధన్, రెడ్డమ్మ దంపతుల కుమార్తె గౌతమి (23) డిగ్రీ పూర్తి చేసి మదనపల్లిలోని ఓ ప్రైవేట్ బ్యూటీ పార్లర్ లో పనిచేస్తుంది. గౌతమికి పీలేరు కు చెందిన తన మేనత్త కొడుకు శ్రీకాంత్ తో ఈనెల 7వ తేదీ నిశ్చితార్థం చేశారు. ఏప్రిల్ 29న వివాహం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. అయితే మదనపల్లి చెందిన టిడిపి నాయకుడు ఎస్. మురళి కుమారుడు గణేష్ , గౌతమీతోపాటు మదనపల్లి వెంకట్ రెడ్డి సిద్ధార్థ కాలేజీలో ఇంటర్ నుంచి డిగ్రీ వరకు చదవడం జరిగింది. గణేష్ అప్పటినుంచి తనను ప్రేమించాలంటూ గౌతమి వెంట తిరుగుతున్నట్లు తెలిసింది. దీనికి గౌతమి అంగీకరించలేదు. గౌతమికి నిశ్చితార్థం జరిగిన విషయం తెలుసుకున్న గణేష్ శుక్రవారం ఉదయం ప్యారంపల్లెకు వెళ్లి ఇంట్లో ఒంటరిగా ఉన్న గౌతమి పై యాసిడ్ పోసి, అదే ఇంట్లో ఉన్న కత్తితో మెడ, చేతిపై పొడిచాడు. నాకు దక్కని ఎవరికి దక్కకూడదు అనే కసితో నోరు గట్టిగా అదిమి పట్టి కత్తితో పొడిచి చంపటానికి ప్రయత్నించాడు. గౌతమి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. రాకతో గణేష్ అక్కడి నుంచి పారిపోయారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గౌతమిని హటావోటిన మదనపల్లి ఆసుపత్రికి తరలించారు. ముఖం ఎక్కువగా కాలిపోవడంతో మెరుగైన వైద్యం కోసం గౌతమిని బెంగళూరు ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం సాయంత్రం కళ్ళల్లో వద్ద ఉన్న గణేష్ ను అదుపులోకి తీసుకోవడం జరిగింది. నేరం జరిగిన 24 గంటల్లోపే నిందితుని రిమాండ్ తరలించడంతో ప్రజల్లో పోలీసులపై అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ సంఘటన జరిగిన విషయం ఫోన్ ద్వారా తెలుసుకున్న నాలుగు బృందాలతో ప్రత్యేక దర్యాప్తును ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బృందాలు నిందితున్ని అదుపులోకి తీసుకోవడం తో పాటు, టెక్నికల్ ఎవిడెన్స్ కూడా కలెక్ట్ చేయడం జరిగిందన్నారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతుందని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన పై నిఘా ఉంచాలన్నారు. పిల్లలు ఎవరితో సమాసం చేస్తున్నారో, చెడు అలవాట్లకు బానిసవుతున్నారా అనే విషయాలను గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు. అన్నమయ్య జిల్లాలో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినులు, మహిళలు, యువతుల పట్ల ఎవరైనా వేధింపులకు గురి చేస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, మదనపల్లి డిఎస్పి కొండయ్య నాయుడు, సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

### మహిళలకు అభినందనలు తెలిపిన

# ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం,** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు గారు ఎల్లప్పుడూ కలలుగనే మహిళల పారిశ్రామిక తోడ్పాటు లో భాగంగా ఏ యల్ ఈ ఏ పి



సంస్థ మరియు కడ సహకారంతో 5 రోజుల పాటు నిర్వహించిన మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందిస్తూ సర్టిఫికెట్లు అందజేసిన ఏ పి యస్ ఆర్టీసి ఉపాధ్యక్షులు శ్రీ పి ఎస్ మునిరత్నం గారు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

**ఒకటవ పట్టణ సీఐ బీ.మనోహర్,రెండో పట్టణ సిఐ ఏపీ.మస్తాన్**

**గుంతకల్లు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగివుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకటో పట్టణ మరియు రెండవ పట్టణ సీఐ లు బి.మనోహర్ మరియు ఏపీ.మస్తాన్ అన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ మరియు గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు సిఐలు మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకో వద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబరు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. అదే విధంగా ఇందుకు నిర్ధేశించిన వెబ్ సైట్ www.cybercrime.gov.in సందర్శించ వచ్చున్నారు. సైబర్ నేరాలపట్ల అందరిలో అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు.వివిధ సైబర్ నేరాల తీరును వివరిస్తూ,వాటి పట్ల ఏ విధంగా అప్రమత్తంగా




ఉండాలో వివరించారు.ఫోన్లలో ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగూల్ పే, ఫోన్ పే, కేవైసిలను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు సందర్శించకూడదన్నారు. ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ఆన్ లైన్ మోసాలు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగియుండి బంధువులకు, స్నేహితులకు, ప్రజలకు వివరించాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్ సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సెల్ ఫోన్లో వచ్చే లోన్ యాప్ ల జోలికి పోవద్దని సీఐలు సూచించారు. సైబర్ నేరాలకు లోనైన బాధితులు వెంటనే పోలీస్ వారికి సంబంధిత వివరాలు అందిస్తే సంబంధిత అక్కౌంట్లను బ్లాక్ చేయడం జరుగుతుం దన్నారు. ఎవరైనా పోలీస్ అధికారులమని చెప్పి నేరస్తులు మీపై డ్రగ్స్ కేసు నమోదైయిందని, అసాంఘీక శక్తులతో సంబంధాల ఉన్నాయని ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే సంబంధిత సమాచారం పోలీసులకు అందించాలన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన జవహర్

**కొవ్వూరు ఫిబ్రవరి 15 సూర్య న్యూస్ :** మాజీ మంత్రి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును



మర్యాదపూర్వకంగా కలిశారు శుక్రవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పాల్గొన్న అనంతరం జవహర్ చంద్రబాబు నాయుడును కలిశారు జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ గెలుపుకు చేస్తున్న కృషిని ఆయన వివరించారు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు.

### సంత్ సేవాలాల్ మహరాజ్ కు

# గోర్భాయి సేవాసంఘం నివాళులు



**జగ్గయ్యపేట ఫిబ్రవరి15 సూర్య న్యూస్** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని జగ్గయ్యపేటలోని గోర్భాయ్ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యుడు లాహెూరీ తులచ్య నాయక్ ఇంటి వద్ద సంఘం సభ్యులందరూ కలసి సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార కార్యక్రమాన్ని నిర్వహించారు.సంత్ సేవాలాల్ మహారాజుకు ఘననివాళులర్పించారు.వారి ఆశయాలను గిరిజన సోదరులు లంబాడీలు అందరూ పాటించాలని కోరారు.సంఘం అధ్యక్షుడు లాహెూరీ బద్దు నాయక్ ఉపాధ్యక్షులు భూక్యాబద్య నాయక్, అసిస్టెంట్ సెక్రటరీ రమావత్ శ్రీనివాస్ నాయక్ ,భూక్య కృష్ణ నాయక్ ,లాహెూరీ ప్రేమనాథ నాయక్ ,లాహెూరీ మోహనధార్య,ఆడోతు బ్రహ్మం అజ్మీర కొండ ,ధరావత రవీందర్ నాయక్ మరియు సంఘ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రెండు సంవత్సరాల పోరాట ఫలితంగా వీధి సుబ్రహ్మణ్యం

# తల్లిదండ్రులకు నష్టపరిహారం అందజేత




**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 15సూర్య న్యూస్** ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం కేసులో ప్రభుత్వం సుబ్రమణ్యం తల్లి వీధి నూకరత్నకు చట్టంలో భాగంగా నెలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు అయింది. 2022 నుంచి 12 ఫిబ్రవరి 2025 వరకు పెన్షన్ ఆగిపోయింది. చార్జి సీటు పెట్టిన తర్వాత ఇవ్వవలసిన సొమ్ముకు అప్పుడే ప్రొసిడింగ్స్ ఇచ్చినప్పటికీ సొమ్ము మాత్రం ఇవ్వలేదు. నాటి నుంచి చేస్తున్న పోరాట ఫలితంగా పెన్షన్ ఛార్జ్ షీట్ సొమ్ము చెల్లించారు. ఇంకా ఇవ్వవలసిన భూమి,కట్టవలసిన ఇల్లు, అతని సోదరుడికి ఇస్తానన్న ఉద్యోగం నేటికీ ఇవ్వలేదు ఇవి అందే వరకు కూడా పోరాటం చేస్తామని ఆ కుటుంబానికి అండగా ఉంటామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్( ఇండియా) అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి డాక్టర్ పిట్టా వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోరాటంలో కలిసి వచ్చిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

### శ్రీవేంకటసాయి శివాశ్రమ

# పూజ మహెూత్సవం

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 15 సూర్య న్యూస్** పట్టణంలోని తిరుమల నగర్ కాలనీ నందు వెలసిన శ్రీవేంకటసాయి దేవాలయం నందు వేంకటసాయి శివాశ్రమం నందు 16న ఆశ్రమ పూజ పర్వదిన సందర్భముగా శ్రీ లలితాదేవి



సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారికి ఉదయం 10:00 గంటల నుండి భక్తాదుల స్వహస్తాలతో పంచామృతాభిషేకం, శివార్చన, శివ అష్టోత్తర, బిల్వాష్టకమ్, లింగాష్టకమ్, శివాష్టకమ్, తీర్థప్రసాద వినియోగం జరుగనుంది. మధ్యాహ్నం 1:00 గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కావున భక్తాదులు కార్యక్రమాల్లో పాల్గోని, స్వామి అమ్మవారుల కృపకు పాత్రులగుదురని గురుస్వామి భవాని శంకర్ తెలిపారు. పూజకు వచ్చు భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని కోరారు.

### బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా

# "మాస్టర్ శనగ లోక్షిత్" జన్మదిన వేడుకలు

**చెన్నూరు జిల్లాపరిషత్ బాలికల పాఠశాల, సాయిరాం చారిటీస్ లలో సేవా కార్యక్రమాలు..**


**రూరల్ ఎస్ ఐ మనోజ్, మహిళా నేత మట్టం శ్రావణి రెడ్డి ల చేతులమీదుగా విద్యార్థుర్థులకు ఉపకరణాలు పంపిణీ..**

**గూడూరు :** బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విరివిగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి లు అన్నారు. శనివారం బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కుటుంబసభ్యుడు శనగ మౌలి కుమారుడు మాస్టర్ శనగ లోక్షిత్ జన్మదినం ను పురస్కరించుకుని అసోసియేషన్ ఆధ్వర్యం లో పలు సేవా కార్య క్రమాలు నిర్వహించారు. చెన్నూ రు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో విద్యార్థినులకు పరీక్ష అట్టలు, పెన్నులు,పెన్సిళ్లు తదితర విద్యా ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ, తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డిలు విచ్చేసి వారి చేతుల మీదుగా బాలికలకు విద్యా ఉపకరణాలు,స్వీట్స్ అందజేశారు.ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ బాలికలు మానసిక, శారీరక ధృడత్వం ను పెంపొందించుకుని విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బాలికల సంరక్షణకు,విద్యకు ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. జిల్లా స్థాయిలో చెన్నూరు పదవతరగతి బాలికలు మంచి మార్కులు సాధించి ప్రతిభను చాటుకోవాలన్నారు. నిరుపేదల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానన్నారు.రూరల్ ఎస్ ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్య తోనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు.విద్యతో పాటు సంస్కారం కూడా అలవరుచుకుని పట్టుదలతో ఎదగాలన్నారు. బాలికా సంరక్షణ చట్టాలపై అవగాహనతో మెలగాలన్నారు. చెన్నూరు బాలికల పాఠశాల నుంచి జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు తాను ప్రత్యేకంగా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని ప్రకటించారు.చెన్నూరు సాగునీటి సహకార సంఘం అధ్యక్షులు హేమకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ కలగాలని ఆశీర్వదించారు. బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆత్మకూరు సురేష్, బూదూరు గోపీ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంటర్ మీడియట్ విద్యను అభ్యసించేందుకు తమ అసోసియేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# ఘనంగా శ్రీ.విశ్వలింగేశ్వర స్వామి రథోత్సవం..

**రథోత్సవంలో భారీగా తరలి వచ్చిన భక్తులు**

**కోసిగి :** మండల పరిధి అగసనూరు గ్రామంలో శివపార్వతుల రథోత్సవం వైభంగా నిర్వహించారు. శనివారం సాయం త్రం శ్రీ విశ్వలింగేశ్వర స్వామి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శివపార్వతులకు పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకుడు కే.ఈరన్న మాట్లాడుతూ జాతరలో భాగంగా ప్రతి సంవత్స రములో శనివారం రుద్రాభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చన, హెూమ ము, గణపతి పూజ, శ్రీ సూక్తం, పురుషసూక్తము, నవగ్రహ రుద్రాభిషేకం, స్వాహకార హెూమము మొదలగు కార్యక్ర మంలో నిర్వహించమన్నారు. ఉదయం 11:30 గంటలకు పూర్ణహారతి, అమ్మవారికి కళ్యాణ మహెూత్సవము, మంగళ






హారతి జరిగాయి. మంత్రాలయం నియోజకవర్గం తుంగభద్ర నది తీరాన అగసనూరు గ్రామంలో వెలసిన ఏకైక కాశీ (నర్మద) లింగము దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదం స్వీకరించి భక్తులు వారి యొక్క జన్మ సార్థకము చేసుకున్నారు. సాయంత్రం 5 గంటలకు పార్వతి పరమేశ్వర రథోత్సవములో భక్తులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. అనంతరం శివపార్వతులను రథంపై ఏర్పాటుచేసి గ్రామవీధుల గుండా నృత్యాలు, మంగళ వాయిద్యాలు, టపాసులు కాలుస్తూ శివ స్వాములు చేత ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకిం చేందుకు వివిధగ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..